# నిరుపేదల ఆరోగ్యానికి రక్ష రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

**వైద్య సదుపాయం రూ.10 లక్షలకు పెంపు**

- ప్రారంభించిన కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా వైద్యాధికారులు



9లో...

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించా లనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనికి అనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం వరంగల్ ఎంజిఎం ఆస్పనరతి అకాడమిక్ హాల్‌లో రాజీవ్ ఆర్యోగ శ్రీ పథకం వైద్య సాయం రూ.10 లక్షలకు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 10, డిసెంబర్ 2023 16 పేజీలు


- పథకాల అమలులో సీఎం రేవంత్ మార్క్
- అసెంబ్లీ సాక్షిగా మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాల ప్రారంభం
- ఆర్టీసి ప్రయాణం ఫ్రీపై హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా లోకం

## తెలంగాణలో ప్రారంభమైన....

# ప్రజాపాలన

నిరంకుశ కుటుంబ పాలన నుండి విముక్తి....



2 లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఎన్నికల మ్యానిఫేస్టోలో శ్రీమతి సోనియాగాంధీ ప్రజలకు హామి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రమాణ స్వీకారం రోజే ఆరు గ్యారంటీల ఫైల్‌పై సంతకం చేసిన సీఎం, వెనువెంటనే ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే ప్రజాపరిపాలన భవన్‌గా మార్చి ప్రజా దర్బార్‌ను నిర్వహించగా తెలంగాణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కాగా శనివారం అసెంబ్లీలో శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం జరగగా అసెంబ్లీ సాక్షిగా మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాలను సీఎం కేసిఆర్ ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుంది. అంతేకాకుండా సీఎం రేవంత్ తెలంగాణ ఉద్యమ కారులకు ప్రాధాన్యత నిస్తూ ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపై నమోదైన కేసులను రద్దు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించడంతో పాటు జీవో జారీ చేయడం పట్ల తెలంగాణ ఉద్యమనేతలు, మేధావులు, ప్రజాసంఘాల నేతలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలోనే చెప్పిన విధంగానే సీఎం రేవంత్ ప్రజాస్వామిక సుపరిపాలన అందిస్తు న్నారనే సంకేతాలను పంపడంలో సక్సెస్ అయ్యారని రాజకీయ పరిశీలకులు సైతం సదాభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు.

**సీఎం రేవంత్ ప్రజాపాలనపై ఓరుగల్లు మేదావుల స్పందన...**

కాగా నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పరిపాలనపై ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని మేదావులు, ప్రజా సంఘాల నేతలు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల కోరుకునే ప్రజాపక్ష పాలన....**

– డా.తిరునహరి శేషు, అసిస్టెంట్ ప్రొఫెషర్ కాకతీయ విశ్వవిద్యాలయం

ప్రజాస్వామ్యయుత పాలన అందిస్తామనే హామీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆరు గ్యారంటీలు ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రగతిభవన్‌ని ప్రజాభవన్‌గా మార్చి ప్రజాదర్భర్ నిర్వహించటం ఆరు గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే రెండు గ్యారంటీలను అమలులోకి తీసుకురావటం ముఖ్యంగా మహిళలకి ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం అమలులోకి తీసుకురావడం ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం. ప్రజలు కోరుకునే విధంగా ప్రజల పక్షాన పాలన చేస్తున్నంత కాలం కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల నుండి మద్దతు లభిస్తుంది కానీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల నుండి వ్యతిరేకత తప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని వారన్నారు.

**నిరంకుశ కుటుంబ పాలన నుండి విముక్తి....**

– తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ

సాధించిన తెలంగాణ ఒక నిరంకుశ కుటుంబ పాలనలో చిక్కి అన్ని విధాలా దోపిడికి గురి అయ్యి అవినీతి పాలై ఇటీవల ఎన్నికలలో ప్రజల తిరుగుబాటుతో ప్రజబుత్వం మారింది. గత పది సంవత్సరాల పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసి కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఇచ్చిందని అభిమానంతో అధికారమిచ్చిన ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల భాగస్వామ్యంతో ప్రజల అభిప్రాయాల మేరకే దోపిడి లేని అవినీతి లేని పాలన అందించి నిఉద్యోగుల ఉద్యమకారుల కౌలు రైతుల పేద వర్గాల ఆశయాల మేరకు నిర్ణయాలు తీసుకొని పరిపాలన సాగించవలిసిన బాధ్యతను ముఖ్యమంత్రి

## తెలంగాణలో ప్రజాస్వామిక సుపరిపాలన

# అందిస్తాం..

16 పేజీలో...

- హరితహారంలో జరిగిన అవినీతిని బట్టబయలు చేస్తాం
- దేవాదాయశాఖ భూములను పరిరక్షిస్తాం
- రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కొట్లాడితెచ్చుకున్న తెలంగాణలో పది సంవత్సరాల దొర అహంకార కుటుంబ నిరంకుశ పరిపాలనలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇక తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక సుపరి పాలన అంది స్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ

## ఆర్టీసీ ఉచిత ప్రయాణం

# మహిళలకు రక్షణ

- బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ శశాంక



16లో...

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

తెలంగాణ ఆర్టీసీ బస్సులలో బాలబాలికలకు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం భద్రతకు చిహ్నంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లాకేంద్రంలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ శశాంక ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం భద్రతను ఇస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

# తెలంగాణలో ప్రారంభమైన ప్రజాపాలన

**మొదటి పేజీ తరువాయి :**

**సీఎం రేవంత్ ప్రజాపాలనపై ఓరుగల్లు మేదావుల స్పందన...**

కాగా నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పరిపాలనపై ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని మేదావులు, ప్రజా సంఘాల నేతలు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల కోరుకునే ప్రజాపక్ష పాలన....**

**- డా.తిరునహరి శేషు, అసిస్టెంట్ ప్రొఫేషర్ కాకతీయ విశ్వవిద్యాలయం**



ప్రజాస్వామ్య యుత పాలన అందిస్తామనే హామీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆరు గ్యారం టీలు ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి అధికారం లోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రగతిభవన్‌ని ప్రజాభవన్‌గా మార్చి ప్రజాదర్భర్ నిర్వహించటం ఆరు గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే రెండు గ్యారంటీలను అమలులోకి తీసుకు రావటం ముఖ్యంగా మహిళలకి ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం అమలులోకి తీసుకురావడం ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం. ప్రజలు కోరుకునే విధంగా ప్రజల పక్షాన పాలన చేస్తున్నంత కాలం కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల నుండి మద్దతు లభిస్తుంది కానీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల నుండి వ్యతిరేకత తప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని వారన్నారు.

**నిరంకుశ కుటుంబ పాలన నుండి విముక్తి....**

**- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ**



సాధించిన తెలంగాణ ఒక నిరం కుశ కుటుంబ పాల నలో చిక్కి అన్ని విధాలా దోపిడికి గురి అయ్యి అవినీతి పాలై ఇటీవల ఎన్నికలలో ప్రజల తిరుగు బాటుతో ప్రభుత్వం మారింది. గత పది సంవత్స రాల పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసి కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఇచ్చిందని అభిమానంతో అధికార మిచ్చిన ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్విని యోగం చేయకుండా ప్రజల భాగస్వామ్యంతో ప్రజల అభిప్రాయాల మేరకే దోపిడి లేని అవినీతి లేని పాలన అందించి నిఉద్యోగుల ఉద్యమకారుల కౌలు రైతుల పేద వర్గాల ఆశయాల మేరకు నిర్ణయాలు తీసుకొని పరిపాలన సాగించవలిసిన బాధ్యతను ముఖ్యమంత్రి మండలి ఎన్నికైన శాసనసభ్యులపై ప్రజలు అప్పగించారు.

**సంక్షేమంతో పాటు అభివృద్ధి జరలాలి...**

**- సాయిని నరేందర్ తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయ కర్త**



ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సంక్షేమం ప్రభు త్వాల బాధ్యత, తెలంగాణ లో కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు చాలా గొప్పవని, గత పాలకులు సంక్షేమ పథకాలతోనే ప్రజలను ప్రలోభ పెట్టి అభివృద్ధిలో రాష్ట్రాన్ని వెనుకబారేసారని అన్నారు. ప్రజల అభివృద్ధికి దోహదం చేసే విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలను అభివృద్ధి చేయాలని అన్నారు. ముందు జాగ్రత్త చర్యలతో ప్రజలను కాపాడాలని, రాష్ట్రంలో కోతులు, దోమల సమస్య తీర్చాలని వరంగల్ లాంటి స్మార్ట్ సిటీలల్లో పారి శుద్ధాయన్ని మెరుగుపరిచి మురికి వాడల అభివృద్ధి చేయా లని అక్రమ నిర్మా ణాలను కట్టడి చేసి నగరం ముప్పుకు గురికాకుండా చూడాలన్నారు.

**ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం గొప్ప మార్పుకు నాంది**

**- బనుక సిద్ధిరాజ్‌యాదవ్ జనగామ జిల్లా అధ్యక్షుడు, పబ్లిక్ సర్వీసెస్**




ప్రజా దర్భర్ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం శుభ పరిణామం ప్రజల సమ స్యలను కుప్పలు తిప్పలుగా తెలంగాణ రాష్ట్రంలో పేరుకు పోయి ఉన్నాయి. తెలంగాణ బడుగు బలహీణ వర్గాల రేవంత్‌రెడ్డి ప్రజా దర్బారు ఏర్పాటు చేయడం గొప్ప మార్పు తీసుకు రావడానికి నాంది అని అభిప్రాయపడ్డారు. రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో లేకుండా చేయాలని మా ఆకాంక్ష.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త-సుబేదారి:**

హన్మకొండ హంటర్ రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయలంలో ఏర్పాటు




చేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో రాఘవ రెడికడ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇది చేతల ప్రభుత్వం, ఇలా గెలిచి అలా ఎన్నికల హామీలు అమలు షురూ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, డిసెంబర్ 9 నుండి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ, రాజీవ్ ఆరోగ్య పథకం కింద అక్షరాల రూ.10,00,000 వరకు కవరేజి పెంపు చేశామన్నారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియామ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు. రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియాగాంధీ ప్రధాన మంత్రి పదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి మహానీయురాలు అని కొనియాడారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 2009లో సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి మన్మోన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో....**

హనుమకొండ గోకుల్ నగర్ జంక్షన్‌లో మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియాగాంధీకి పాలాభిషేకం చేసి భారీ కేకులు కట్ చేశారు. కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, మేరి రజిత, స్వప్న, జ్యోతి, లలిత, స్వరూప, లక్ష్మి, సతీష్ యాదవ్, చంద్రశేఖర్, మురళీ, శివశంకర్ పాల్గొన్నారు.

**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో......**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శనివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు బంక సరళ మాట్లాడుతూ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియామ్మకు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. 125 ఏళ్ల చరిత్ర గల తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరికట్టే క్రమంలో తన ప్రాణాలను విడిచిన భర్త రాజీవ్ గాంధీ అలాంటి కుటుంబంలోంచి వచ్చిన సోనియా గాంధీ అని అన్నారు. ఈ కారయక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ , కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిలాన ఒబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, ఏఐయుడబ్యూసి కమిటీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, టిపిసిసి మైనారిటీ డిపార్టుమెంట్ ప్రధాన కార్యదర్శి రహిమున్నిస్సా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సంపత్ యాదవ్, టి.సుధాకర్, ఏ.శివాజీ, స్రవంతి, ఎస్.కుమార్ యాదవ్, జాఫర్, అజ్గర్, రమేష్, ప్రదీప్. రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కొన్నె గ్రామానికి ఓపెన్‌జిప్ ఆటవస్తువులు అందించిన పల్లా

**బచ్చన్నపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :**



ఎన్నికల ముందు ఇచ్చిన హామీని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిలబెట్టు కున్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్లాకు గ్రామస్తులు తమ గ్రామానికి యువకుల కోసం ఓపెన్‌జిమ్, విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు కావాలని కోరగా గెలిచిన అనంతరం సొంత డబ్బులతో అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి కావాల్సి న రూ.3లక్షల విలువగల ఓపెన్‌జిమ్‌తోపాటు ఆటవస్తువులను శనివారం అందచేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న పల్లాకు రుణపడి ఉంటామని పాక్స్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, బీఆర్ఎస్‌గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ఐనవోలు, డిసెంబర్9, ప్రభాతవార్త**




మండల కేంద్రంలో తెలుగుతల్లి సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకొని ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బొల్లపెల్లి మధుగౌడ్, మార్నేని వెంకటేశ్వర్‌రావు, కొత్తూరి సునీల్, యాకర సాంబయ్య, రాయ పురం సాంబయ్య, రఫీ, జెట్టబోయిన రాజు, చిరంజీవి, పైండ్ల సంపత్, రావుల రవికుమార్, రాజు, పల్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**- కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ రమేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఈరెడ్డి నరసింహారెడ్డి, కోతి వీరన్న, సిరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మాందాటి సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, జిల్లా నాయకులు, మచ్చ నీలయ్య, ఎన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమాచార్యులు, కుమార్, లకావత్ భాస్కర్, గజవెల్లి శేఖర్, ఎండిగౌడ్, గుగులోతు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో పలువురికి గాయాలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కుక్కల దాడిలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం నెలకొంది.

మధ్యాహ్నం సమయంలో చెన్నారావుపేటకి చెందిన బండి నర్సమ్మ అనే మహిళా వీధిలో వెళుతుండగా కుక్కలు కాటువేశాయన్నారు. ఈ ఘటనలో ఆమె కాలుకు గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు



వరాధ్వనగర్ కాలనీలో గాదె సరిత తిరుపతి దంపతుల బాలుడు బంటిపై కుక్క దాడిచేసిందన్నారు. ఇందులో బాలుడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరళించారన్నారు. కాగా గ్రామాల్లో కుక్కల బెడద రోజు రోజుకు అధికం అవుతుందంటున్నారు. కుక్కలు వాడవాడన రోడ్ల వెంట గుంపులుగా తిరుగుతున్నాయన్నారు. దీంతో ఒక్కరు నడిచివెళ్లాలంటే ఆందో ళనకు గురవు తున్నారు. గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉన్నా అధికారులు గాని గ్రామ పంచాయతీ కాని పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్ప టికైనా అది . కారులు స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలంటున్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణం

### -నర్సంపేట డిపో మేనేజర్

**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలలో భాగంగా నేటి నుండి మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించిందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. బస్సులో ప్రయాణించడానికి మహిళలకు వయసుతో సంబంధం లేదని ఎవరైనా ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని డివిజన్లోని మహిళలందరు ఉపయోగించుకోవాలని కోరారు. బస్సులో ప్రయాణించే ముందు తమ వెంట ప్రతి మహిళ ఓటరు కార్డు గానీ లేదా ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. బస్సులో ప్రయాణించడానికి ఇచ్చే టిక్కెట్లను కూడా త్వరలో ప్రింట్ చేస్తామని అన్నారు. ఈ ఉచిత బస్సు సౌకర్యం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి



శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నాయకులు దండెం రతన్‌కుమార్, ఎలకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి వెలకంటి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు వేసి వేలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టిన క్రమంలో వడగండ్ల వానలు తుఫాను లాంటి విపత్కర పరిస్థితి రైతుల నోటికాడి బుక్కను నేలపాలు చేస్తూ రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉంటున్నాయని రైతులు నేడు రైతాంగం అప్పుల ఊబిలో కోరుకొని పోయి నష్టాల పాలు కావడం జరిగిందని తెలిపారు.

## వికలాంగులకు అన్ని బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త

కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వికలాంగులకు అన్ని బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని నూతన సీఎం రేవంత్‌రెడ్డికి ట్విట్ చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ మున్నా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా బస్సులలో శనివారం నుంచి మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసి ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులో మహిళలకు ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించడం హైదరాబాదులో నడిచే సీటీ ఆర్డినరీ మెట్రో, ఎక్స్‌ప్రెస్‌లోనూ ఉచిత ప్రయాణాలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్‌టెండర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం అభినందనీయమని, అదేవిధంగా కొత్తగా కొలువుతీరిన రాష్ట్ర ప్రభుత్వం బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ మున్నా కోరారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ములుగు జిల్లా కన్వీనర్ నెట్టెం రాజు

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 10 గంటలకు రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సి ములుగు జిల్లా కన్వీనర్ నెట్టెం రాజు తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని ఎన్‌హెచ్‌ఆర్‌సి కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంగపేటలో ప్రారంభమైన మహాలక్ష్మీ పథకం

### స్వీట్లు పంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట డిశంబర్09, ప్రభాతవార్త**

మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణా ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో బాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ములుగు ఎస్టీసెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండవ రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ ప్రధకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం ఈపథకాన్ని శ్రీమతి సోనియా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రారంభించారు. మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సును ప్రారంభించి స్వీట్లు పంచారు. రాష్ట్రంలో మమిళలు ఎక్కడి నుండేనా ప్రభుత్వ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ, యువజన నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సాంప్రదాయాలను ప్రోత్సహించడం ప్రశంసనీయం



**తొర్రూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

భారతీయసంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ లిటిల్ ఫ్లోర్ స్కూల్ యాజమాన్యం ట్రెడిషనల్ డే గా నిర్వహించడం ప్రశంసనీయమని తొర్రూరు ఎస్సై అరుణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ట్రిడిషనల్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులచే అన్ని పండుగలను పాటలు, నృత్యాల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ మాట్లాడుతూ సాంప్రదాయాలను ప్రదర్శించడచం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలైన తెలంగాణ పండుగలైన వినాయక చవితి, దసరా, దీపావళి, బోనాలు, బతుకమ్మ, శ్రీకృష్ణాష్టమి, సంక్రాంతి ఇతర పండుగల విశిష్టతను విద్యార్థులు తెలసుకొనే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, ప్రినిసపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మమత, శోభ, రజిని, రమ, స్వాతి, స్వామని, అరుణ, రాధిక, రోజా, చందన, శ్రమతి, గీత, రామ్మూర్తి, ఓం ప్రకాష్, శ్రీనివాస్, లింగయ్య, దిలీప్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి



**దుగ్గొండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

అనారోగ్య కారణాల రిత్యా మానసిక కలత చెందిన దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన నరహరి శ్రీనివాస్‌రెడ్డి 39 అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాస్‌రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాదితో బాదపడుతున్నాడు. దీనికి తోడు వివాహం కాకపోవడంతో మానసికంగా వేదనకు గురై తీవ్ర మనస్థాపం చెందాడు. శనివారం తన గదిలో ఉరివేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు గదిలోకి వెళ్లి చూడగా ఉరివేసుకున్న శ్రీనివాస్‌రెడ్డిని ఉరితాడు తీసి పరిశీలించారు.

## అయ్యప్పస్వాములకు బియ్యం వితరణ

**గార్ల, డిసెంబర్9 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో నిష్టగా పూజలు నిర్వహిస్తున్న మండల అయ్యప్ప స్వాములకు పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ 5క్వింటాళ్ళ బియ్యంను వితరణ చేశారు. గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌స్వామి ఆధ్వర్యంలో మండలంలోని 40మంది అయ్యప్పస్వామి మాలధారణ స్వాములు శ్రీధర్మశాస్త్ర పీఠం ద్వారా నిత్యం నిష్టగా పూజలు నిర్వహిస్తున్నారు. కాంగ్రేస్‌పార్టి అదినేత సోనియాగాంధి జన్మధినాన్ని పురష్కరించుకొని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వాములు పూజలు ముగించుకున్న గురుస్వాముల సమక్షంలో 41రోజుల దీక్షల నిమిత్త స్వాముల భిక్ష కొరకు ఆయన 5క్వింటాళ్ళ బియ్యంను అందించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ (మణి)స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌స్వామి, 40మంది అయ్యప్ప మాలధారణస్వాములు, తదితరులున్నారు.

# రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియా గాంధీ..

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

**మల్హర్‌రావు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మండలంలోని కొయ్యూరు సెంటర్‌లో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా సోనియా ఫోటోకు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్టీసెల్ కార్యదర్శి లకావత్ సవేందర్, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్, ఉపసర్పంచ్ మమత, వార్డు మెంబర్ ఎడ్ల రాము, బూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, వల్లెంకుంట గ్రామ అధ్యక్షులు గడ్డం ప్రేమ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లకావత్ తిరుపతి నాయక్, బొమ్మ మల్లారెడ్డి, మహమ్మద్ ఖలీముద్దీన్, గడ్డం పోచయ్య, గ్రామశాఖ అధ్యక్షురాలు గుంటి సమ్మక్క, వేల్పుల కమల, కార్యకర్తలు పాల్గొన్నారు.



**టియూఎఫ్ ఆధ్వర్యంలో..**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం(టియూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలకేంద్రమైన తాడిచర్లలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టియూఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, టియూఎఫ్ మండల అధ్యక్షులు ముడితనపల్లి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు బండారి యశోధ, చొప్పరా రాజు, ఎస్‌కె చాంద్‌పాషా, మేడగోని సుదర్శనన, ముద్రేణి కిష్టయ్య, కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, సభావత్ నాగరాజు, సంతోషం రాజిరెడ్డి, బండారి శంకరయ్య, మునుగు నగేష్, తోకల గణేష్, ఊట్నూరి రమేష్, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రధాత సోనియా జన్మదిన వేడుకలు



**మహాముత్తారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధవర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిలాన్ల ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్, మహిళా మండల అధ్యక్షురాలు జాడీ కీర్తి, ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, మేకల మల్లయ్య, రాంనారాయణ గౌడ్, జాడీ రాజయ్య, గుంపుల రామయయ, వేముల మధూకర్ గౌడ్, లింగమల్ల రాజయ్య, కొండగోర్ల అశోక్, గాదె రవీందర్, తాళ్లపల్లి సుధాకర్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, పాల్గొన్నారు.


## కోటగుళ్లలో సిఐ నరేష్ దంపతుల పూజలు



**గణపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ కమీషనరేట్ పరిధిలో సనిచేస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దొమ్మటి నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికీ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**చింతకాని, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
తెలంగాణకు చెందిన నాలుగున్నర కోట్లమంది మనోభావాల్ని గౌరవించి నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన తల్లి సోనియా గాంధీ అని మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లచ్చగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గోవిందరావు, మాజీ సర్పంచ్ గొడుగు రమేష్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామ ప్రజలు అత్యంత ఉత్సహంతో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల గోవిందరావు మాట్లాడుతూ.. పదేళ్ల నిరంకుశపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షురాలు తన్నీరు ప్రగతి, మాజీ ఎంపీటీసీ కొప్పుల గోవింధరావు, మాజీ సర్పంచ్ గొడుగు రమేష్, గ్రామ పార్టీ కార్యకర్తలు శ్రీరాముల నాగేశ్వరరావు, రాజు, గోపీ, శివ, సట్టు వినయ్ (టీడీపీకార్యకర్త), కట్ల నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు.






## దివ్యాంగుల గూర్చి మాట్లాడే అర్హత వాసుదేవరెడ్డికి లేదు..

**-జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్**



**మల్హర్‌రావు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
దివ్యాంగుల రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి పదవి పోయిన తర్వాత దివ్యాంగుల గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందని జిల్లా దివ్యాంగుల పోరాట సమితి అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. 10సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, అదే ప్రభుత్వంలో ఛైర్మన్‌గా పదవి అనుభవించిన వాసుదేవ రెడ్డికి దివ్యాంగులకు ఫ్రీగా బస్సు పాస్‌లు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదని, ఓడిపోయిన తర్వాత రెండు రోజులు కూడా గడవని ప్రభుత్వంపై విమర్శించడం మానుకోవాలని, జిల్లాలోని దివ్యాంగులకు ఎన్నికల ముందు పంపిణీ చేసిన మోటార్ సైకిల్‌లో అర్హతలేని బిఆర్ఎస్ నాయకులకు మోటార్ సైకిల్ ఇవ్వడం నిజమైన దివ్యాంగులకే అన్యాయం చేసిన అప్పటి ఛైర్మన్ హోదాలో ఉన్న వాసుదేవా రెడ్డి ఇప్పుడు దివ్యాంగుల గురించి మాట్లాడే అర్హత కోల్పోయారని వంశీకృష్ణ గౌడ్ విమర్శించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కురవి, డిసెంబర్9, ప్రభాతవార్త**
కాంగ్రెస్‌పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండలకేంద్రంలోని ఆల య సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి మద్ధతుగా 2023ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, వీరభద్రం, వీరన్న, ఆనందం, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో సోనీయాగాంధీ జన్మదిన వేడుకలు



**గణపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మండలకేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను గణపురం పట్టణ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అశోక్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, సీనియర్ నాయకరలు మామిళ్ల మల్లిఖార్జున్ గౌడ్, ఒద్దుల అశోక్ రెడ్డి, వడ్లకొండ నారాయణ, పోశాల మహేష్ గౌడ్‌చ ఆరుముళ్ల స్వామి, కోయిల కార్తీక్, మాదం సుశాకర్, వార్డుమెంబర్ దుగ్యాల వాణీ, దూడపాక పున్నం, పసునూటి శంకర్, బోడిగె శివ, రక్షిత్, బూర రాజగోపాల్, తిక్క సంపత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

కేయూలో శనివారం ఎస్‌డీఎల్‌సీ ప్రాంగణంలో జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ ఆచార్యులు గాదె సమ్మయ్య, ఎల్పీ రాజ్‌కుమార్ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన దృష్ట్యా సీఎం రేవంత్‌రెడ్డికి అభినం దనలు తెలుపుతూ వాళ్ళ మనోభావాలు వ్యక్తపరిచారు. పరిపాలన ప్రారంభంలోనే ప్రజలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం, సమానత్వం అందిస్తున్నారన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయసాధనలో అతి ప్రాముఖ్యంగా దాగి ఉన్న నిగూఢమైన పరమార్థం భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడైనా అణగారిన వర్గాల వెనుకబడిన జాతుల అభ్యున్నతికోసం ఆయా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ ఇచ్చిన మాట మీద కట్టుబడి ఆచరణలో అమలుపరుస్తూ నిలబెట్టుకునే నాయకులు దేశంలో చాలా అరుదుగా ఉంటారన్నారు. అలాంటి నాయకులలో ప్రధానమైన నాయకత్వ లక్షణాలు కలిగి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవచేయ తలపెట్టిన నూతనప్రభుత్వ ఆరంభ పరిపాలనను ఆంబేద్కర్, మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేల ఆశయాలకు అనుగుణంగా ప్రజా భవనం వేదికగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న తీరు దివంగత వైఎస్ఆర్ పరిపాలన తలపించే విధంగా ఉందని రాష్ట్ర ప్రజలు గర్వపడుతున్నారన్నారు. కేయూ పరిజ్ఞానవంతుల తరుపున రాష్ట్ర సామాన్య ప్రజలకుజరుగుతున్న న్యాయంపట్ల భినందనలు వ్యక్తపరుస్తూ ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్యఎల్పీ రాజ్‌కుమార్ విద్యార్థుల సమక్షంలో జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. అనంతరం




వారు మాట్లాడుతూ రానున్న కాలంలో విద్య, వైద్య ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ పీకల లోతుకు కూరుకపోయిన రాష్ట్ర విద్యావ్యవస్థను అత్యంత వేగంగా పునఃసమీక్షించి గాడిన పెడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను బాంధవ్యముగా మార్చే ప్రక్రియకు ప్రణాళికలు సిద్ధం చేస్తుండడం బడుగు బలహీన పేద విద్యార్థి బిడ్డల ఉన్నత విద్య ఆశయాలకు బాటలు వేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు స్ఫూర్తి, వినయ్‌కుమార్, సరిత, గోపాల్, శ్వేత, హంపి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

**-పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**పరకాల, డిసెంబర్ 9,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ తల్లి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోహెడ శ్రీనివాస్ కొనియాడారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ చొరవ వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించడానికి అధికారికంగా సోనియాగాంధీ ప్రకటన చేశారన్నారు. అనంతరం 2014 జూన్ రెండవ తేదిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నష్టం వస్తుందని తెలిసి కూడా తెలంగాణలో ఆత్మబలిదానాలు ఆపుటకై తెలంగాణ ప్రజల కోరిక మేరకు తెలంగాణను ప్రసాదించినటువంటి సోనియా గాంధీ తల్లికి తెలంగాణ యావత్తు ప్రజలు రుణపడి ఉండాలని కోరారు. తెలంగాణ



ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునే వారికి పదిలక్షల రూపాయల భీమా సౌక్యం కల్పిస్తూ తెలంగాణ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గార్యంటీ పథకాలలో రెండింటిని వెంటనే సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అమలు చేశారన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండి పరకాల అభివృద్ధిలో కీలకమైన పాత్రపోషిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌గౌడ్, బుర్ర దేవేందర్‌గౌడ్, పాడి ప్రతాప్‌రెడ్డి, ఒంటేరు రామ్మూర్తి, చందర్, చిన్నాల గోనాదు, రాజేశ్వరరావు, పూజారి సాంబయ్య, మెరుగు శ్రీశైలం, పోరండ్ల వేణు, శ్రీను, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల జిల్లా అవుతుంది..!




**-కొత్త ప్రభుత్వంపై ఆశలు!**

**-బిఆర్ఎస్ పట్టించుకోలేదాయే!**

**-కాంగ్రెస్ పట్టించుకుంటుందన్న ఆశయాయే!**

**పరకాల-ప్రభాతవార్త:**

ఒకప్పుడు పరకాల పరిధి వేరు..గతంలో కరీంనగర్ జిల్లాలో ఉన్న పరకాల తాలూకా రెండు నియోజకవర్గలుగా రూపాంతరం చెందింది.ఆ వివరాలను విశదించుకుండా పరకాల నియోజవవర్గం ఆయుర్వేదించింది.దాంతో పరకాల నియోజకవర్గంలో పరకాల, రేగొండ చిట్యాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లి మండలాలు ఉండేవి.రెవెన్యూ డివిజన్‌లో శాయంపేట కూడా కలిసింది.అనంతరం అది కూడా నియోజకవర్గంగా మారింది.ఇదిలా ఉండగా పరకాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని పరకాలలో కొన్ని నెలల పాటు ఉద్యమాలు జరిగాయి.అయినా పరకాలకు అన్యాయం చేయాలనే దుర్మార్గపు ఆలోచనకు పాల్పడిందని పరకాల జిల్లా సాధన సమితి నాయకులు ఇప్పటికే ఆరోపిస్తున్నారు.పరకాల ఒకప్పుడు వాణిజ్య కేంద్రంగా పిలసిల్లగా నేడు వెలవెల బోతుంది.ఇదంతా బిఆర్ఎస్ పాలన పర్యవ సానమేనని పరకాల ప్రాంతవాసులు చెబుతున్నారు.ఇక్కడ కూరగాయల మార్కెట్ ఆదివారం సంత సందడిగా నెలకొల్పేది.అలాంటి పరకాలను రూపుమాపు లేకుండా చేయాలని బిఆర్ఎస్ పాలకులు కట్టు పన్నారని జిల్లా సాధన సమితి నాయకులు ఆరోపిస్తున్నారు.గతంలో ఉన్న మండలాలకు చెందిన ప్రజలు పరకాలను జిల్లా చేయాలని కోరుతున్నారు.ఈ క్రమంలో కేసీఆర్ ప్రభుత్వం పరకాల ప్రాంతంలో అన్యాయం చేసిందని అంటున్నారు.అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో జిల్లా ఆశలు నేరవేరుతాయని జనం ఆశిస్తున్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ప్యాక్స్ డైరెక్టర్ జులపల్లి గంగాధర్ రావు, మాజీ ఎంసి డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, రైతు స

మైఖ్య అఫ్ అధ్యక్షులు జులపల్లి సురేందర్ రావు, కంటెం సుధాకర్, యువ నాయకులు జుల్లపెల్లి మనోజ్ రావు, పోకల శంకర్, వంగ సాయికృష్ణ, కుసం ప్రవీణ్, గొలుసుల రాజు,కనక రాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఖానాపుం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ఖానాపురం మండలం కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను అధికారులు అంగన్వాడీ టీచర్ రెడ్డిమల్ల సంపూర్ణ ఏఎన్ఎం రజిత ఆశా వర్కర్లు బొమ్మగాని సుమలత సుధగాని జ్యోతి, హోంగార్డు జాటోతు రవీందర్‌లు కాంగ్రెస్ నాయకులు, జాటోతు నరసింహానాయక్, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. కావున వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## టిఏఎస్ మండల అధ్యక్షునిగా తాటికాయల నర్సయ్య

**పర్వతగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన తాటికాయల నర్సయ్యను తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల అధ్యక్షునిగా నియమించినట్లు నియమ పత్రమును జారీ చేసినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా నియమితులైన తాటికాయల నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం కోసం బలోపేతం చేస్తామని నమ్మకంతో నియమించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్యకి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**



కేయూ మొదటి గేటువద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తిక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సహకారం చేసిన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రం ఏర్పాటు చేఇన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను విజయవంతం చేసి సోనియాగాంధీకి తెలంగాణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టె కుమారస్వామి, మీర్ ఇమ్రాన్, అజ్మత్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా వినయ్‌కుమార్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మాదాసి శివకుమార్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు షంషీర్‌బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మిర సునీల్‌కుమార్, భూక్య మనితేజ, ధరావత్ మహేష్ లకావత్ గోపిచంద్, వంగాల వర్షిత్, కేయూ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల పాదయాత్రను విజయవంతం చేయాలి

**రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ఈ నెల 11న మండల కేంద్రంలోని బస్ ఆవరణం నుండి పాలకుర్తి వరకు అయ్యప్పస్వాముల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అయ్యప్పస్వాముల భక్తమండలి సభ్యులు తెలిపారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు పోగులకొండ అశోక్, పోగులకొండ వేణు, భగత్, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సాధకురాలు సోనియాగాంధీ

### - తెలంగాణ తల్లి సోనియాగాంధీ

### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు సోనియాగాంధీ బర్త్‌డే కేక్ కట్ చేసి తెలంగాణ తల్లి సోనియాగాంధీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్‌లు మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం పాటుపడే మహనీయులలో నిస్వార్థ సాధకురాలు సోనియాగాంధీ అని, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ప్రకటన సోనియాగాంధీ జన్మదినం రోజే గతంలో వచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం సోనిగాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఆరు గార్యంటీ సంక్షేమ పథకాలలో రెండింటిని సోనియాగాంధీ పుట్టిన రోజున ప్రారంభిండం చాలా సంతోష కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, పాలాయి శ్రీనివాస్, చింతల సాంబరెడ్డి, కర్నాటి పార్వతమ్మ, దండెం రతన్‌కుమార్, ఎలకంటి విజయ్, ముల్కల సాంబయ్య, ఎర్ర యాకుబ్‌రెడ్డి, రజినీభారతి, అమల, గొర్రె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఇందుకు వివిధ గ్రామాల నుండి ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఇందులో వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తూటి పావణి, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, లక్కరాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ తదితరు పాల్గొన్నారు.



**ఖానాపురంలో..**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్‌ను కట్‌చేసి చాక్లెట్లు పంచి కార్యకర్తల నడుమ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి పది సంవత్సరాల తర్వాత తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి సోసియాగాంధీ పుట్టిన రోజుకు కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజలు బహుమతిగా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు సాగర్, రాజుతో బిక్షంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, రేవూరి వెంకట్‌రెడ్డి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నూనావత్ జయరామ్, నరేష్, బొమ్మినేని భరత్‌రెడ్డి, శ్రీనివాస్, బుచ్చయ్య, మట్ట రాజు, హింగోలి రాజేశ్వర్‌రావు, బుర్రి సునిత, బూర్గు రవీందర్, నాయకులు గొల్లపెల్లి రాము, బండి రాజమల్లు, అజ్మీర నరేందర్, దంజ్యానాయక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

తెలంగాణ తల్లి అమ్మ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు మాట్లాడుతూ 2004 ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటలలో భాగంగా అమ్మ సోసియాగాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబర్ 9నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ముసాయిదాను ఏర్పాటు చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచిచన తన మాట నిలుపుకున్నది సోనియమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్‌సింగ్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, సొసైటి డైరెక్టర్ నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, మండల యువజన నాయకులు డ్యాగల కృష్ణ, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లొండ సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూస బాబు, మండల నాయకులు ఇంద్రారెడ్డి, రామ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినం డిసెంబర్ 9ని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి సాయి, కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి మూసిన శ్రీనివాస్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, జల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శివ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పంట నష్టంపై సర్వేచేయించాలి

### -మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి



**ఖానాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

గత వారం రోజుల క్రింద కురిసిన వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట భూమిపాలు అయిందని మిర్చితోటలు నేలపాలయ్యాయని, జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి అందించాలని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించారు. మొదటగా వ్యవసాయ శాఖాధికారి ఏవో శ్రీనివాస్ మాట్లాడుతుండగా నాజీతండా సర్పంచ్ బాలకిషన్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సబ్సిడి యంత్రాలకు గాను నిధులు తీసుకొచ్చాడని ఆ నిధులు ల్యాప్స్ కాకుండా నియోజకవర్గ ప్రజలందరికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన రాళ్లవాన వల్ల ఎకరానికి పదివేల రూపాయల నిధులు వచ్చాయని వ్యవసాయ శాఖాధికారులను టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాని, ఎలాంటి ఇబ్బందులు గురిచేయలేదని వ్యవసాయ శాఖ అధికారులకు మాత్రమే నష్టపోయిన రైతులకు నిధులను పారదర్శకంగా అందించాలంటే వారు ఇష్టం వచ్చిన రీతిలో నిధులను అర్హత లేనివారికి ఇచ్చారని దీనిపై విచారణ చేసి అర్హులు కాని వారికి పంట నష్టం ఎలా వచ్చిందో దానికి బాధ్యులు ఎవరని వారిపై చర్యలు తీసుకోవాలని తీర్మాణం చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి యొక్క అభివృద్ధి పనుల గురించి వివరించారు. మిషన్‌భగీరథ ఎఇ మౌనిక మాట్లాడుతుండగా బుదరావుపేట సర్పంచ్ ప్రవీణ్ కలుగజేసుకొని మూడు సంవత్సరాలు అయినా ఇప్పటి మట్టుకు బిల్లులు రాకుండా ఏం చేస్తున్నారని ఇంకో నెల కాలం అయితే మా పదవి కాలం కూడా పూర్తవుతుందని ఏదేమైనా కాని మా బిల్లులు రానట్లయితే మిషన్ భగీరథ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమణవాణి, వైస్ ఎంపిపి ఉమారాణి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాగిన పంబా అరంట్టు





**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలోని ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సంలో శనివారం పంబాఅరంట్టు ప్రతి సంవత్సరం డిసెంబర్ 9గా అయ్యప్పకు మాదన్నపేట చెరువు సమీపంలో జలక్రీడలకై ముస్తాబవుతున్న స్వామివారిని స్థానిక నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా 20 సంవత్సరాలుగా మహా అన్న దాతగా పాల్గొని ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు బిఆర్ఎస్ ధరించి యువ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి నగరపురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అనుచ రులు ముఖ్య నాయకులు స్వీకరించగా ఆయల ప్రధాన అర్చకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ సి.వెంకటేశ్ శర్మ పూజా నిర్వహణలో అలంకరణ ప్రియుడిగా స్వామివారి విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయం చుట్టు ప్రదిక్షణ చేస్తూ అర్చకుల చేతుల మీదుగా బంగారు పూత పదునేట్టంబడి 18 మెట్లపై నుండి తీసుకురాగా మాలాధర స్వాముల భక్తుల శరణు ఘోషతో మంగళ వాయిద్యాలు శివశంకరుడు పార్వతి అంజనేయస్వామి వేషాదారులు ముత్యాలతో మహిళలు మంగళహార తుతుల స్వాగతించగా ఆలయ ముఖద్వారం గుండా స్వామి రథంలో ఊరేగింపుతో నర్సంపేట భక్తుల సందడి ములదర స్వాముల నృత్యాలతో ప్రధాన అంబే ద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డులో కమలాపురం గ్రామం మీదుగా మాదన్నపేట చెరువు కట్టపై శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో మాదన్నపేట చెరువులో స్వామివారి ప్రత్యేక వేదికపై అభిషేకదాతల ప్రాంగణంలో మాదన్నపేట చెరువులో స్వామివారి ప్రత్యేక వేదికపై అభిషేకదాతల సమక్షంలో స్వామివారికి పంచామృతం తేన, పాలు పెరుగు చెక్కెర బెల్లం అటుకులు అభిషేకాల అనంతరం జలక్రీడలలో స్వామి వారిని భక్తుల సందడితో చందనాభిషేకం విబూ దాభిషేకం కుంకుమాభిషేకం పుష్పాభిషేకంతో అలంకరి ంచగా శిరస్సుపై అన్నదాతలు స్వామివారికి నైవేద్యం సమర్పించగా పదివేల మంది భక్తులు మాలధర స్వాములు నైవేద్యం స్వీకరించడం జరిగింది. పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, నగర పురపాలక సంఘం చైర్మన్ గుంటి రజని కిషన్ గోగుల రాణా ప్రాఫ్‌రెడ్డి రాయిడి రవీందర్‌దరెడ్డి, రామస్వామి, నామాల సత్యనారాయణ, గందె రజిత, చంద్రమౌళి, నాగిశెట్టి పద్మ ప్రసాద్, రాయిడి దుష్యంత్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, రాజ్‌కుమార్, దార్ల రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాంఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, వంగేటి గోవర్ధన్‌గుప్తా చింతాకుల కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సీతక్కకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పదవి రావడం పట్ల హర్షం

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ సీతక్క కు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా నియమించినందున ఉద్యోగులు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాక్ చైర్మన్ మాలోతు రాజు మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఏజెన్సీ జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్యులుగా పేదల పక్షపాతి అయిన దనసరి అనసూయ సీతక్క గ్రామ అభివృద్ధి శాఖ మంత్రిగా ఎదిగినందుకు అదే శాఖలో తాము పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ ఉద్యోగులం ఎంతో ఆనందంగా ఉన్నామని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి ఈజీఎస్ పథకంలో చాలీ చాలనీ జీతాలతో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, ఏపీఓలు, ఆర్డీఏ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కమీషనర్ ఆఫీసులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు అందరు 12 వేల మంది ఉద్యోగులు సీతక్క నాయకత్వంలో ఉద్యోగులు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తారని నమ్మకం వ్యక్తం పరిచారు. ఉపాధి హామీ పథకాన్ని సీతక్క ఆధ్వర్యంలో ఇంకా ప్రజలు ఎక్కువ సేవలు



చేస్తామని ఉద్యోగుల ప్రకటన చేయడం జరిగింది. ఇట్టి కార్యాలయంలో ఉపాధిహామీ ఉద్యోగులు, జేఏసీ తరుపున జాక్ చైర్మన్ మాలోతు రాజు, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం నుండి సురేష్, రామయ్య, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నుండి సర్దార్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నుండి గోల్కొండ సురేశ్, రాము, భాస్కర్, మహిళా ఉద్యోగులు కవిత, మంజుల, కళ్యాణి తదితర భాధ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రధాత సోనియా గాంధీ

**ములుగులో సోనియమ్మ జన్మదిన వేడుకల్లో**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
తెలంగాణ అభివృద్ధి ప్రధాత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ అనుకున్న విధంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోనియా గాంధీ ప్రత్యేక చొరవ తీసుకుందని అన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారని తెలిపారు. ఏఐసిసి నేత రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల్లో



మరింత ఊపును తీసుకువచ్చారని, రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ మరి ంత అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల కింద ఉచిత వైద్య సహాయం ఫైల్ పై సంతకం చేయడం సంతోషదాయకమని తెలిపారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాగా వేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు ఆయా సంఘాల అధ్యక్షులు ప్రధాన నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాం గ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, బీసీ సెల్ అధ్యక్షులు జిల్లా వంగ రవి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ . చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, షకీల్ పాషా, కాశిందేవి పేట సర్పంచ్ అహ్మద్ పాషా, నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, నేటి శ్యాం, గందె శ్రీను, వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల భరత్, బాదం ప్రవీణ్, అశోక్, ఇమ్మడి రాజు, పావుడాల ఓం ప్రకాశ్, బొంతల వేణు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం**

**తీర్చుకోలేనిది**

**వెంకటాపూర్ కాంగ్రేస్ అధ్యక్షులు**

**సూర్యనారాయణ**

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
ములుగు ఎమ్మెల్యే, ఏఐసిసి మహిళా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం వెంకటాపూర్ మండల కేంద్రంలో 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెన్నోజు సూర్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేమని ఆయన తెలిపారు. గాంధీ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంపై చూపిస్తున్న ప్రేమను, విశ్వాసాన్ని ప్రజలు ఎప్పటికీ నిలబెట్టుకుంటా మని, ఈ సారి తెలంగాణ రాష్ట్రం కా ంగ్రేస్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా



ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, బండి శ్రీనివాస్, దొంతర వేని కుమారస్వామి, కొండ తిరుపతి, కొంపల్లి రాజిరెడ్డి, వెంకట మల్లయ్య, తడండ్ల గోపాల్, మండల పరిధిలోని గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
ఏటూర్‌నాగారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మరియు నాయకులు, కేక్ కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ అభివృద్ధి ప్రధాత సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సె ల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య,



చెన్నూరి బాలరాజు, బచ్చు సత్యనారాయణ, మాధవ్, కొండగొర్ల పోశయ్య, కట్కూరి రాధిక, సర్వ అక్షిత్ కుమార్, మండల అధికార ప్రతినిధి అక్బర్ పాషా, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు శ్రీనివాస్, బండారు లక్కీ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మహాలక్ష్మీ పథకంపై మహిళల హర్షం

**జెండా ఊపి ఫ్రీ బస్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి ఫ్రీ బస్సు పథకం మహిళలు హర్షాద్రేకాలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శనివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీల రెం డు పథకాల్లో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం హర్షనీయమన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ఎంతో సంతోషకరంగా ఉందంటూ ఈ రోజున మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ. 10 లక్షల వరకు కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు ఈ రోజు నుండి అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజార్టీతో పట్టం కట్టిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సె ల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, చెన్నూరి బాలరాజు, బచ్చు సత్యనారాయణ, మాధవ్, కొండగొర్ల పోశయ్య, కట్కూరి రాధిక, సర్వ అక్షిత్ కుమార్, మండల అధికార ప్రతినిధి అక్బర్ పాషా, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, బండారు లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో సోనియా గాంధీ జన్మధిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మండల పార్టీ నాయకులు**

**మంగపేట డిశంబర్09, ప్రభాతవార్త**
తెలంగాణా ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మధిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని



కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆకాంక్ష నెరవేర్చుడానికి ఇచ్చి మాట ప్రకారం ఎవరూ ఆత్మబలిధానాలు చేసుకో వద్దని ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రేస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చారని వారు అన్నారు. తెలంగాణాలో సోనియా గాంధీ జన్మధినాన్ని పురష్కరించుకుని ప్రజలకు 2హామీలను ఆమలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్‌బాబు, నాయకులు అయ్యోరి యానయ్య, తూడి భగవాన్‌రెడ్డి, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, కర్రి నాగేంద్రబాబు, దీగొండ కాంతారావు, పెద్ది నర్సింహారావు, మహబూబ్‌ఖాన్, కోడెల నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణిలో ఐఎన్‌టియుసిని గెలిపించాలి

### సింగరేణి ఎన్నికల మేనిఫెస్టో విడుదల
### మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా విడుదల



**భూపాలపల్లి, డిసెంబర్09, (ప్రభాతవార్త)**
సింగరేణిలో ఈనెల 27న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హైదరాబాద్‌లోని ఎంఎల్ఎ క్వార్టర్స్‌లో సింగరేణి ఎన్నికల మేనిఫెస్టోను మంత్రితో పాటు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో కాంగ్రేస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కోల్‌బెల్ట్ పరిసర ప్రాంతంలో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంకు కృషి చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈనెల 20న ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి కోల్‌బెల్ట్ ప్రాంతంలో పర్యటించి విజయవంతం చేయాలని, కాంగ్రేస్ పార్టీ ఐఎన్‌టియుసికి పూర్తి సహకారం అందిస్తుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి నందున అదే స్ఫూర్తితో సింగరేణిలో కాంగ్రేస్ అను బంద ఐఎన్‌టియుసిని గెలి పించా లని కోరారు. ఈ కార్య క్రమంలో జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్‌తో పాటు ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జీ వికాస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నట్లు భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాలను ప్రారంభించిన కలెక్టర్

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) :**
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, రూ. 10 లక్షల చేయూత పథకాన్ని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, ట్రాన్స్ జెండర్ల కు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం మహాలక్ష్మీ కార్యక్రమాలను ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆర్యోగ్యశ్రీ పథకం కింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్‌మెంట్ ఉన్న ఆసుపత్రుల్లో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుండి రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు ఆర్టీసీల్లోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని, గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని తెలిపారు. అనంతరం మహాలక్ష్మీ చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్క రించి కేక్ కట్ చేశారు. మహా లక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మహిళలతో కలిసి ములుగు ఏరియా ఆసుపత్రి నుండి గట్టమ్మ దేవాలయం వరకు బస్సులో ప్రయాణించారు. కాగా బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మీ టికెట్‌లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, డి.ఎం సురేష్, డి డబ్ల్యు ఓ ప్రేమలత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన ఉచిత ప్రయాణం అమలు

### - ఆరోగ్యశ్రీ పథకం పెంపు కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాలను శని వారం జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మాట్లాడుతూ కొత్తగా కొలువుదీరిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మహిళలకు ఉచిత ప్రయాణ మార్గదర్శకాలను వివ రించారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకు ఈ ఉచిత ప్రయాణం వర్తింపు ఉంటుందన్నారు. స్థానికేత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలని, కిలోమీటర్ల ప్రయాణ పరిధి విషయంలో ఎలాంటి పరిమితులు లేవన్నారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ మంజూరు చేయబడుతుందని, అంతరాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వర్తింపు ఉంటుందని తెలియచేశారు. కాగా, ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఉచిత ప్రయాణం అమలులో ప్రతీ సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహ రించాలని, ఓపిక, సహనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం విజయ వంతానికి ప్రజలందరూ టీఎస్‌ఆర్‌టీసీ సిబ్బందికి సహక రించాలని కోరారు. అనం తరం జిల్లాఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం పెంపు అన్ని స్పెషాలిటీ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులలో ఉచిత వైద్యం పథకంను జిల్లా కలెక్టర్ శివలింగయ్య జిల్లా వైద్యాధి కారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఆర్‌టీసీ డీఎం జ్యోత్స్న, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయ ణరెడ్డి, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, సంబంధిత



అధికారులు, జిల్లా ఆస్పత్రి సిబ్బంది, టీఎస్ ఆర్‌టీసీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నాయిని

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యునిగా నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం శాసన సభలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసి నాయిని రాజేందర్‌రెడ్డిని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యేగా రేవూరి ప్రమాణ స్వీకారం

**పరకాల, డిసెంబర్ 9, (ప్రభాతవార్త)**



పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్‌రెడ్డి పదవిప్రమాణస్వీకారం చేశారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీలో ప్రొటిం స్పీకర్ ఓవైసీ సమోంలో ఆయన పరకాల ఎమ్మెల్యేగా బాధ్య తలు చేపట్టారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధి తన లక్ష్యమని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా నని వెల్లడించారు. ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన రేవూరిని పలువురు అభినందించారు.

## సోనియా జన్మదిన వేడుక..ట్రాఫిక్ జాం!

### -అంబులెన్స్‌కు ఆటంకం

**పరకాల-(ప్రభాతవార్త):**



పరకాల పట్టణంలో నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల నేపథ్యంలో శనివారం పట్టణంలోని ట్రాఫిక్ జామ్ అయింది.స్థానిక బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల సందర్భంగా జయ డీలక్స్ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది.అదే సమయంలో సర్కార్ దవాఖానకు పేషెంట్లను తరలిస్తున్న 108 అంబులెన్స్ అటుగా వచ్చింది.సుమారు.15 నిమిషాల అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు జాం అయిన ట్రాఫిక్‌ను తొలగించి అంబులెన్స్‌కు దారిచ్చారు.ఆ సమయంలో బస్ స్టేషన్ చౌరస్తా ప్రాంతంలో ఒక్క పోలీస్ కూడా లేకపోవడం గమనార్హం.నడిరోడ్డు మీద జరుగుతున్న వేడుకల సందర్భంగా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు కానరాకపోవడం గమనార్హం.అనునిత్యం రద్దీగా ఉండే జయ డీలక్స్ రోడ్డు పట్ల ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోకపోవడంలో పరకాల పోలీసులు విఫలమయ్యారని స్థానికులు తీవ్రంగా నిరసిస్తున్నారు.ఇప్పటికైనా పరకాల పోలీసులు బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 09, (ప్రభాతవార్త)**
వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా దంపతుల వీరాభిమాని కొండం



శివ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత, మాజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

**ప్రభాతవార్త-సుబేదారి:**
హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు అవినీతి వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు.శనివారం అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం కావడంతో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ఆధ్వర్యంలో దున్నపోతులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ లంచగొండి అవినీతికి పాల్పడే అధికారులను దున్నపోతులతో సమానం.అవినీతికి పాల్పడే అధికారులు దున్నపోతులపై వాన పడినట్లే వారి ప్రవర్తనలో కూడా ఎలాంటి మార్పు ఉండడం లేదని లంచం తీసుకునేవారు ఇద్దరు నేరస్తులేనని వారికి కఠిన శిక్షలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ప్రతినిధులతో పాటు పౌరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించిన కలెక్టర్

**ప్రభాతవార్త-సుబేదారి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం,ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను హనుమకొండ జిల్లాలో శనివారం నుండి అమలవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.శనివారం మధ్యాహ్నం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పుపత్రి(గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పటల్) ఆవరణలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం జీరో టికెట్ను కలెక్టర్ చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, బాలికలకు, వృద్దా మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని



ప్రవేశపెట్టింద న్నారు.ఎంపిక చేయబడిన ఆర్డినరీ, సిటీ, సబర్భన్, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వీరికి జీరో టికెట్ ఇవ్వబడు తుందన్నారు.మహిళల ఉచిత ప్రయాణం చేయడానికి తెలంగాణ చిరునామాను కలిగి ఉంటే సరిపోతుందన్నారు.అదేవిధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం కింద రూ.10 లక్షలను ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలందరికి ఉచితంగా వైద్యం కోసం అంది స్తుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసు పత్రులతో పాటు,ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఈ పథకం ద్వారా పేదలు వైద్య సేవలను అందుకో వచ్చునని అన్నారు.

**ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన కలెక్టర్..**

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్సు ముందు పచ్చ జెండా ఊపి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, ఇంచార్జ్ ఆర్డీఓ శ్రీనివాస్, డిఆర్డిఓ



పిడి శ్రీనివాస్ కుమార్, ఆర్టీసీ అధికారులు, వైద్యాధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం షురూ...**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క మహిళ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం వరంగల్ జిల్లా టిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళలందరికీ ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాన్ని వరంగల్ ఎంజిఎం వద్ద వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలలో భాగంగానే మహాలక్ష్మి పథకం కూడా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. అనంతరం ఎంజిఎం నుండి మహిళలతో కలిసి ఆర్టీసి ఉచిత రవాణా సౌకర్యంతఓ కలెక్టర్ ప్రయాణించి మహిళలకు 0 టిక్కెట్ అందించి మహిళలతో కలిసి వరంగల్ బస్టాండ్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని టిఎస్ ఆర్టీసి ద్వారా సిటీ బస్సులు 57, పల్లె వెలుగు 471, ఎక్స్ప్రెస్ 213 బస్సులో మహాలక్ష్మి పథకం అమలు అవుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న



మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పతకం కింద మహిళలకు త్వరలో ప్రభుత్వం మహాలక్ష్మి స్మార్ట్ కార్డు కూడా అందించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ వాసుచంద్ర, టిఎస్ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కుమార్, డిఎం ఆర్టీసి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**మహాలక్ష్మి పథకం నిబంధనలు :**

మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించాలంటే..

1.తెలంగాణకు చెందిన మహిళ అయి ఉండాలి, స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులు, ఆధార్, ఓటర్, డ్రైవింగ్ లైసెన్సు వంటి కార్డులు ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపిం చాలి.

2.అన్ని వయస్సుల మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఈ సదుపాయం వాడుకోవచ్చు.

3.పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్‌లతో పాటు హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డీనరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులో ఉచితంగా ప్రయాణించ వచ్చు.

5. బయటి రాష్ట్రాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో తెలంగాణ సరిహద్దు వరకు ఉచితంగా వెళ్లగలరు. తరువాతి టిక్కెట్ కొనాలి.

6. ప్రయాణంలో కిలోమీటరు పరిధిలో ఎలాంటి పరిమితులు లేవు.

7.ప్రయాణించే ప్రతి మహిళకు జీరో టిక్కెట్



ఇస్తారు.

8.మహిళలు ప్రయాణించిన దూరాన్ని బట్టి ఆ మొత్తం ఛార్జిని ప్రభుత్వం టిఎస్ ఆర్టీసికి చెల్లిస్తుంది.

# నిరుపేదల ఆరోగ్యానికి రక్ష రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

**మొదటి పేజి తరువాయి :**

రూ.10 లక్షలకు పెంపు కార్యక్రమాన్ని ఎంజిఎం సూపరిటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, జిల్లా విద్యా శాఖాధి కారి వాసంతి, ఆర్ఎంఓ మురళీ, ఆర్యోగశ్రీ చీఫ్ మెడిక్ ఆఫీసర్ అభిలాష్, కెంఎసి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డితో కలిసి వరంగల్ జిల్లా తరుపున కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాజీవ్ ఆరోగనయ శ్రీ హెల్త్ కేర్ లాంచ ్నంగా రాష్ట్ర



రాజధానిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించ బడిందని, దీనికి అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సదుపాయం పథకం ద్వారా ఇంతకు ముందు ఐదు లక్షల వరకువైద్యసాయం, ఆరోగ్య బీమా ఉండేదని, దానిని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా, వైద్య సాయం ప్రజలకు అందుబాటులోకి తేవడం శుభ పరిణామన్నారు. ఇప్పటి వరకు జిల్లాఓ 2 లక్షల 66వేల 678 మందికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయని, రాష్ట్రంలోని నిరుపేదలు వైద్య ఖర్చులకు డబ్బులు లేవని నిస్సహాయులు ఈ పథకం ద్వారా జిల్లాలోని 5 ప్రభుత్వ ఆస్పత్రుల్లో, 12 ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యాన్ని పొందవచ్చుని అన్నారు. ఈ పథకంలో భాగంగా లబ్దిదారులకు ఉచిత వైద్యం, భోజనంతో రవాణా సౌకర్యం అందించ బడు తుందని తెలిపారు. ఈ పథకం గురించి ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూరిటెండెంట్ కె.చంద్రశేఖర్‌రావు, ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త



## ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

**నడికూడ,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శనివారం ప్రారంబించారు.తెలంగాణ పరిదిలో ఎక్కడకి వెళ్ళినా మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని తెలిపారు.ఉచిత ప్రయాణం శనివారం మద్యాహ్నం నుంచి అమలు కాగా నడికూడ మండల కేంద్రం నుండి హన్మకొండకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే మహిళలు ఉచితంగా ప్రయాణించారు.తెలంగాణలో కొత్త గవర్నమెంట్ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు గొప్ప వరమని ఆనందం వ్యక్తం చేశారు.బస్సులో ప్రయాణించే మహిళలకు ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుందని బస్ కండక్టర్ తెలిపారు.

## మంత్రి సీతక్కకు మహేందర్ శుభాకాంక్షలు

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**




ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకుంటున్నందున వాజేడు మండలం బెస్తగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి సిరంగి మహేందర్ సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మంత్రి సీతక్క నేతృత్వంలో పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, పల్లెలు స్వయం సమృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ ఉద్యోగులం అయిన మేము గ్రామ పంచాయతీ అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా అంకితభావంతో పనిచేస్తామని మహేందర్ పేర్కొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**

జాతీయ కాంగ్రేస్ నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు నడికూడ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.కాంగ్రేస్ నాయకులు నిర్వహించి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్ర మంలో మండల అద్యక్షుడు దేవెందర్,ప్రదానకార్యదర్శి మలహాల్ రావు,మండల నాయకులు ప్రతాప్‌రెడ్డి,రాజేశ్వర్‌రావు,చింతలపల్లి రవిందర్ రావు, మహిళా అద్యక్షురాలు కమల,వివిదయ గ్రామ నాయకులు నవీన్, వనపర్తి నవీన్,యుగందర్,జీల కుమార్,అప్పం కుమార్ వివిద గ్రామాల నుండి గ్రామ కమిటి అద్యక్షులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు





**జనగామ టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆమెచిత్రపటానికి శనివారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకంచేసి కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జనగామ చౌరస్తాలో సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాత,



ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలలో మహిళలకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్‌టీసీ బస్సుల్లో శనివారం నుంచి ఉచిత ప్రయాణం ప్రకటించడం జరిగిందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పదిలక్షల వరకు వైద్యసేవలను అందుబాటులోకి తీసుకవచ్చారని తెలిపారు. ప్రతిపక్షాలను, మిత్రపక్షాలను ఒప్పించి తెలంగాణ అమరుల త్యాగాల బలిదానాలను చూసి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి సోనియాగాంధీకి బహుమతిగా ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ కంచరాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ ఎంపీపీ ధర్మగోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిర్ర సత్యనారాయణరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, వడ్లకొండ పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, జిల్లెల్ల సిద్ధారెడ్డి, ఉడత రవియాదవ్, బనుక శివరాజ్‌యాదవ్, లొక్కుంట్ల ప్రవీణ్, చెంచారపు బుచ్చిరెడ్డి, గంగం నర్సింహారెడ్డి, గంగరబోయిన మల్లేశ్, కౌన్సిలర్లు రామగళ్ల అరుణ విజయ్‌కుమార్, వంగాల కల్యాణి, ముస్త్యాల చందర్, గాదెపాక రాంచందర్, జక్కుల అనిత వేణుమాధవ్, మాజీ ఫ్లోర్‌లీడర్ యండి.అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**

కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీ పథకాలకు శ్రీకారం చుట్టారని నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. శనివారం సోనియా జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందిర పాల్గొని సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్‌చేశారు. కాంగ్రెస్ పీర్టపట్ల నమ్మకంతో జరిగిన ఎన్నికల్లో ప్రజలు పార్టీని భారీ మెజార్టీ తో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, జిల్లానాయకులు మాసాన్‌పల్లి లింగాజీ, గాదె మహేందర్‌రెడ్డి, మినుముల యాదవరెడ్డి, తుమ్మ విజయమేరి, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, అధికార ప్రతినిధి జీడికంటి రాజ్‌కుమార్,



బోనాసిక్రాంతికుమార్, మందం ‹మేష్, నీలం యువరాజ్, తోటకూరి రమేష్, జయరాములు, కొలిపాక మల్లేశ్,గుగులోతు కొమురెల్లి, అంజిరెడ్డి, పృథ్వి, ముప్పిడి శ్రీధర్, పేర్ని ఉషరవి, రచ్చసోమనాథ్ పాల్గొన్నారు.

**– చిల్పూర్‌లో..**

ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం షురూచేసిందని నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో ఇందిర ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్‌చేశారు. ఈసందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇది చేతల ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద పదిలక్షల వరకు కవరేజిని పెంచిందని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి సింగపురం ఇందిర బస్సులో ఘన్‌పూర్‌నుంచి రఘునాథపల్లి వరకు ప్రయాణీకులతో కలిసి ప్రయాణించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..**

నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడకలు మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మండల అధ్యక్షులు చిట్టిమల్లె కృష్ణమూర్తి, కూనూరు ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పట్టపురి సదయ్య, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు టి.రాజేందర్, ఎస్సీసెల్ జిల్లా వైస్‌చైర్మన్ ఇలందల బాబు, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, మైనార్టీసెల్ అధ్యక్షులు ముక్తార్‌అలీ, పాల్గొన్నారు.

**– దేవరుప్పులలో..**

దేవరుప్పుల మండలం సితారాం పురం ప్రేమసదన్ అనాథ వృద్ధాశరణాలయంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి పండ్లు



పంపిణీచేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తి, పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, గ్రామపార్టీ అధ్యక్షులు వరికెల రచన్, మండలఅధ్యక్షులు ఉప్పల సురేష్‌బాబు, నాయకులు బస్వ జాంగీర్, గణేష్, రాజు, ప్రవీన్, నాగరాజు పాల్గొన్నారు. అదేవిధంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని చౌరస్తాలో మండల అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**– తరిగొప్పులలో..**

సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులుచిలువేరు సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సోనియా జన్మదినం సందర్భంగా కానుకగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, యూత్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..**

పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినం వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ కేక్‌కట్‌చేసి ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వారు సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

**–బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేటలో ఏఐసీసీ నేత సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పార్టీసీనియ్ నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, కోడూరి మహాత్మాచారి, జంగిటి నరేష్, ఎండి.మసూద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో దిడ్డిగ రమేష్, జ్యోతిభాస్కర్, ఉమాపతి, బుచ్చిరాజు, రమేష్, శ్రీనివాస్, వేణువందన, మంజుల, నారాయణరెడ్డి, గౌస్, చెరుకూరి శ్రీనివాస్, రాము, బాలరాజు, బాల్‌రెడ్డి, కనకయ్య, యూసుఫ్, ఆంజనేయులుగౌడ్, మహిపాల్‌రెడ్డి, క్రాంతికుమార్, బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, రమేష్, శ్రీనివాస్, రాజిరెడ్డి యాదగిరి, అయిలమల్లు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## 17వ వార్డులో మహిళల సంబరాలు



**జనగామ టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలలో భాగంగా శనివారం మహాలక్ష్మీ పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పించినందుకు జనగామ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో స్థానిక వార్డు మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా జన్మదిన కేక్‌ను కట్‌చేసి సోనియాగంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు, రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గూడ లలిత, రాణి, శ్రీదేవి, కృష్ణవేణి, విద్యావతి, శోభ,పుష్ప, మంజుల, స్వప్న, మాలతి, రేణుక, కలమ్మ, యాదమ్మ,యాకమ్మ, నీరజ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**జనగామ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలో స్వస్తిశ్రీ శోభక్రుత్ నామ సంవత్సరం కార్తీక బహుళ ఏకాదశి శనివారం రోజున స్థానిక బాణాపురం అయ్యప్పస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి వ్రతాలలో పట్టణానికి చెందిన 30మంది దంపతులు పాల్గొని వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసోజు రాజేవ్వరచార్యులు, తొడుపునూరి ప్రసాద్, కందుకూరి నాగరాజు, బిజ్జాల నవీన్, కాసం సురేష్, పబ్బ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



**చిల్పూర్, డిసెంబరు 9 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు చాగంటి రామక్రిష్ణ, క్రిష్ణవేణి రక్షా, శరణ్య కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన సింగపురం ఇందిర



**చిల్పూర్, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండల పరిధిలోని రాజవరం గ్రామంలో బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శనివారం సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, మౌనిక, జ్యోతిరెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు కందకోలు బాలరాజు, మండల ముఖ్యనాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహిత్య చరిత్ర గ్రంథం ఆవిష్కరణ

**పాలకుర్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలో 2023 డాక్టర్ లింగంపల్లి రామచంద్ర రచించిన జనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథాన్ని పాల్కురికిసోమనాథ స్మృతివనంలో నేడు(ఆదివారం) ఆవిష్కరించనున్నట్లు పీఠం అధ్యక్ష కార్యదర్శులు రాపోలు సత్యనారాయణరెడ్డి, ఇమ్మడి దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమి ప్రథమ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిదారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, కాగా, ఆర్వి.శ్రీనివాసరావు దంపతులు గ్రంథాన్ని అంకితం పొందనున్నట్లు తెలిపారు. సాహిత్య అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

---

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**
అఖిల భారత కాంగ్రెస్ కమిటి మాజీ అద్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంతోపాటు దేశరాజ్‌పల్లి గ్రామంలోని ప్రశాంత్ భవన్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, మండల పరిషత్‌ఉపాధ్యాక్షులు పూరేళ్ల గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు కంకణాల శ్రీనివాస్, కట్ల శంకర్, బాపురాజు, అసిఫ్ జక్కుల బాబు, కర్ణం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ జవ్వాజి అజయ్, జెట్‌పల్లి వీరయ్య, కుమార్, ఒగ్గరి రాజు, తిరుపతి, హనుమంతు, రవి, భువన్ కుమార్, దేవ కిషన్, గాధం మాణిక్యం, పర్శరాం, బిరెడ్డి సంతోష్‌రెడ్డి, వెంకటేష్, అనిల్, ఆంజనేయులు, సలావుద్దిన్, అంజయ్య, బాబా, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, అనుచరులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్.

**తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:**
మండలంలోని ఎల్‌యం డి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచరులు దొంగతనానికి పాల్పడి 16 గాలి పంకలను,మూడు గీజర్లను,ఏసీలను,మిగతా ఫర్నీచర్‌ను దొంగతనం చేయడం జరిగిందని,ఈ విషయం స్దానికుల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగిందని వెంటనే స్పందించిన అధికారులు జరిగిన దొంగతనంపై విచారణ చేసి గాలిపంకలను,ఏసీలను,గీజర్లను స్వాధీనం చేసుకున్నారని,మిగతా ఫర్నీచర్ కు సంబందించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని ప్రభుత్వ ఆస్తులను దొంగతనం చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చట్టరిత్యాచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలు రమేష్,పోలు రాము,మామిడి అనిల్ కుమార్, గూడ కమలాకర్ తదితరులుపాల్గోన్నారు.

## పద్మశాలి గుర్తింపు కార్డుల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి మండల పద్మశాలి సంఘం అద్యక్షులు మచ్చ రమేష్ పట్టణ అద్యక్షులు దండే రాజయ్య ఆద్వర్యంలో జిల్లా శాశ్వత సభ్యత్వాల గుర్తింపు కార్డులు పంపిణి కార్యక్రమం చొప్పదండి పట్టణంలోని చేనేత సహాకార సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, మండల గౌరవ అద్యక్షులు గాజంగి రాములు, జిల్లా కార్యదర్శి ఎన్నం మునిందర్, మండల ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య, చేనేత సహాకార సంఘం అద్యక్షులు అనుమండ్ల నర్సయ్య,గాజంగి మల్లేశం,పోరండ్ల శ్రీనివాస్, వంగ నరేష్, సామల శ్రీనివాస్ఎలిగేటి మల్లేశం, ఎన్నం మనోహర్, దూస రమేష్, అలుస లక్ష్మినారాయణ, వల్లాల నాగేష్, సిరిపురం శ్రీనివాస్, గుండ నర్సయ్య, కళ్యాణపు శ్రీనివాస్, దూస సతీష్, బోగ లక్ష్మణ్, ప్రసాద్, అలిశెట్టి ఇస్తారయ్య, బిల్లా రమేష్, పచ్చునూరి లక్ష్మిపతి, దూస మురళి, గుడిమల్ల భూమేష్, చిందం భూపతి, పోలు రవి, కులబందువులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:**
ఎఐసిసి మాజి అద్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్బంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకులు కొత్తూరి మహేష్ ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాతగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వారికి కృతజ్ఞతగా పుట్టినరోజు కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, చింటూ, అఖిల్, సన్నీ, బండారి రాజేష్, పవన్, హేమంత్, అక్షయ్, ఒంకార్, నరేష్, రాహుల్, తదితరులు పాల్గోన్నారు.

## కేసీఆర్ కోలుకోవాలని కొండగట్టు అంజన్న సన్నిధీలో పూజలు

**మల్యాల, ప్రభాత వార్త:**
భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు మాజీ సిఎం కేసీఆర్ తన నివాసంలో కాలు జారిపడి తుంటి ఎముక విరిగి ఆసుపత్రిలో చేరగా శస్త్ర చికిత్స జరిపిన దరిమిలా ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ భారత రాష్ట్ర సమితి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పేరిట స్వామివారికి అభిషేకాన్ని నిర్వహించి అర్చకుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోహన్ రావు, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బాల్యస్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



**రఘునాథపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలం బానాజీపేట గ్రామానికిచెందిన కూటిగంటి బాబుగౌడ్ ఇటీవల మృతిచెందగా అతని పదవ తరగతి తోటి మిత్రలు రూ.30 వేలు ఆర్థికసాయంను శనివారం అందించారు. బాబుకు ఒక కుమార్తె, కుమారుడు ఉండగా బాబు నిరుపేద కుటుంబానికి చెందినవాడు కాగా, హైదరాబాద్‌లో వలసవెళ్లి ఆటో నడుపుకుంటు కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొద్దినెలల క్రితం కిడ్నీ చెడిపోగా గతనెల 30న మరణించాడు. విషయం తెలుసుకున్న రఘునాథపల్లి జడ్పీహైస్కూల్‌కు చెందిన టెన్త్ బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు అతని కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. కార్యనరకమంలో దొమ్మాట మధు, ఎండి.అజ్మద్, రామగుండం శ్రీనివాస్, ఎండి.అక్రమ్, దుబ్బాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థికసాయం



**దేవరుప్పుల, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నూకల నర్సయ్య హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు మరణించగా దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణ మూర్తిగౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సాయంను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, గ్రామపార్టీ అధ్యక్షులు సంగి కుమార్, ఆవుల వీరన్న, నూకల యాదయ్య, దౌపాటి కొమురయ్య, దౌపాటి వెంకన్న, నూకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్‌కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీవైస్‌చైర్‌పర్సన్



**బచ్చన్నపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా శనివారం జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి శనివారం వారిస్వగ్రామాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జనగామ జడ్పీటీసీ నిమ్మతి దీపిక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, డిసెంబర్09, ప్రభాతవార్త**

స్వరాష్ట్ర కలలను సాకారం చేసి సకలజనుల జీవితాల్లో వెలుగులు నింపి బంగారు తెలంగాణకు బాటలు వేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో శనివారం భూపాలపల్లి పట్టణంలో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోనియాగాంధీ జన్మదినంను పురస్కరించుకొని కేక్ కట్ చేసి సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంకు పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ అద్యక్షత వహించగా జిల్లా నాయకులు చల్లూరి మదు, బుర్ర కోంరయ్య, అజ్మీర జంపన్న, పసునూటి రాజేందర్, పిప్పాల రాజేందర్, చల్లూరి సమ్మయ్య, అంబాల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, క్యాతరాజు సాంబమూర్తి, పోనగంటి



శ్రీనివాస్, కంచర్ల సదానందం, వెంకీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



**టేకుమట్ల, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు. మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కోటగిరి సతీష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినం వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం ఉందన్నారు. ఇది చేతుల ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు వైనాల యశ్వంత్, మచ్చ ప్రభాకర్, వంగ నరేష్, దాసరి సంపత్, రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు వంగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో తూర్పులో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వివిధ డివిజన్ల పరిధిలో శనివారం వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ ఆదేశానుసారం పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

**ఎండి అమీర్ ఆధ్వర్యంలో...**

వరంగల్ తూర్పు కోఆర్డినేటర్, మైనార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్బంగా తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినందుకుగాను నియోజకవర్గ



ప్రజల తరుపున కొండా సురేఖమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో ...

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో 27 డివిజన్లలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

**సయ్యద్ వసీం ఆధ్వర్యంలో...**

22వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సయ్యద్ వసీం ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ జన్మదిన వేడుకల్లో భాగంగా పోచమ్మ మైదానంలో కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

**జన్ను నరేష్ ఆధ్వర్యంలో వేడుకలు..**

ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు జన్ను నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డివిజన్ తరుపును శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాజీద్, మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్, అఫ్జల్, షఫీ, ఇసాక్, సంజీవ, జన్ను, ఆదాం, ఖాదర్‌ఆలీ, మైనార్టీ నాయకులు, ముఖ్య నాయకులు కొండా అభిమానులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటికే 1వ గనిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, డిసెంబర్09, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు బండి శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, భారత శ్రీనివాస్, దుర్గం రవి, చెట్టి శ్రావణ్, నాగరాజు, మేదరబోయిన శ్రీనివస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిలో టీబీజీకేఎస్ నాయకుల చేరిక



**భూపాలపల్లి, డిసెంబర్09, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాకు చెందిన టీబీజీకేఎస్ నాయకులు ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సమక్షంలో ఐఎన్‌టియుసిలో చేరారు. టీబీజీకేఎస్‌కు చెందిన రత్నం సమ్మిరెడ్డి, భరత్‌కుమార్, రాజశేఖర్, వసంతరావు, శివకుమార్, సందీప్‌సింగ్, శ్రీపతి ప్రభాకర్, మండల శ్రీనివాస్, కంకల శ్రీనివాస్, ఇండ్ల తిరుపతిరెడ్డిలు భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్ ఆద్వర్యంలో ఐఎన్‌టియుసిలో చేరారు. వచ్చే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియసి గెలుపు కోసం కృషి చేయాలని జనక్‌ప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్,డిసెంబర్9,ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవ వేడుకలు జిల్లాకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం డిసిసి కార్యాయలంలో నాయకులు, కార్యకర్తల మద్య సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియమ్మ అని ఆమెకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. గత పది సంవత్సరాల నుండి నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిపొందారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్



పార్టీకి పట్టంకట్టి సోనియాగాంధీకి పుట్టినరోజు బహుమతిగా అందజేశారన్నారు. కాంగ్రెస్ హాయంలోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిల్లో సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకంలో రూ.10లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. సోనియాగాంధీ గతంలో రెండు పర్యాయాలు ప్రధానమంత్రి అవకాశం వచ్చిన తిరస్కరించిన గొప్ప మనస్సున్న నాయకురాలు అని కొనియాడారు. సోనియాగాంధీ కలలు కన్న బంగారు తెలంగాణ సాకారం అయ్యే రోజులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు పోతురాజు, కోడి శ్రీను, హరిసింగ్, విజయ, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, నాయకులు సత్యమనోరమ్మ, దన్‌సింగ్, మిట్టకంటి రాంరెడ్డి, ఘనపురపు అంజయ్య, రాము, ఖలీల్, సురేష్, మాలోతు నరేష్, రవికుమార్, విజయలక్ష్మి, దిలీప్, నరేష్, వీరన్న, సాయి, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు

**గార్ల, డిసెంబర్9 ప్రభాతవార్త:**

అఖిలభారత కాంగ్రేస్‌పార్టి జాతీయ అద్యక్షురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు మండలంలో మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సోనియాగాంధి జన్మదినం సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జన్మదినకేక్‌ను కట్‌చేసి పెద్దఎత్తున సంబురాలు చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎందరో ప్రాణాలను త్యాగం చేశారని, బలిదానాలకు సోనియాగాంధి చలించిపోయి త్యాగాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయించుకుని రాష్ట్రప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. రాష్ట్రంలో



కాంగ్రేస్‌పార్టి అధికారం చేపట్టగానే ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యంతో పాటు రాజీవ్‌ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు 10లక్షలు వైద్యసౌకర్యం కల్పించడం రెండవ హమీని కూడ అమలు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, నాయకులు గుగులోత్ శ్రీనివాస్, హథిరాం, మీరాపటాన్, బాదావత్ రవినాయక్, ఇమ్రాన్, కోలకుమార్, పిల్లలమర్రి వీరస్వామి, రాజశేఖర్, నాగరాజు, పాషా, ఐలయ్య, మహిళా నాయకురాలు గంగా, మేరుగు వినోద, తదితరులున్నారు.

## మానుకోట నుండి శబరిమల దాకా పాదయాత్ర

**-కురవి మండలకేంద్రానికి చెందిన నలుగురు స్వాముల సంకల్పం**




**కురవి,డిసెంబర్9,ప్రభాతవార్త**

శబరిమలై అయ్యప్పస్వామి సన్నిదికి చేరుకోవాలని, కన్నులారా స్వామిని దర్శించుకోవాలని కోట్లాదిమంది భక్తులు కోరుకుంటారు. ఇందులో భాగంగా కురవి మండలకేంద్రానికి చెందిన నలుగురు స్వాములు వేమిశెట్టి సంతోష్, సంగెం నాగరాజు, కన్నె గురుమూర్తిస్వామి, బూర్గుల రాకేష్‌స్వామిలు ఈ నెల 4న కురవి వీరభద్రస్వామిని దర్శించుకొని పాదయాత్ర ప్రారంభించారు. 2024జనవరి 14వ తేదీన శబరిమలై స్వామి సన్నదికి చేరుకోవాలనే సంకల్పంతో పాదయాత్ర కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్వాములు వారి పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా విజయవంతంగా తిరిగిరావాలని కోరుకున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి భాస్కెట్‌బాల్‌కు ఎంపికైన చిన్నారి ముజాఫర్

**గార్ల, డిసెంబర్9 ప్రభాతవార్త:**



గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ తరుపున అండర్-14 విభాగంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన మహ్మద్ ముజాఫర్ రాష్ట్రస్థాయి భాస్కెట బాల్‌కు ఎంపికైనట్లు భాస్కెట్ బాల్‌అసోసియేషన్ శనివారం తెలిపింది. మేడ్చల్ పట్టణంలో శనివారం జరిగే రాష్ట్రస్థాయి భాస్కెట్‌బాల్ పోటీలో మహబూబాబాద్ జిల్లా తరుపున పాల్గొని ఆడనున్నట్లు వారు పెర్కొన్నారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ వంగరామన్నసార్, అద్యక్షులు చలమల నటేష్, వైస్ ప్రసిడెంట్ తోడేటి రాము, కత్తుల ప్రశాంత్, జనరల్ సెక్రటరి సూత్రపు జయశంకర్, సెక్రటరి ఉప్పరి శ్రీనివాస్, బూర్ల చంద్రశేఖర్, రెడ్డిమల ఉమేష్, ఎక్స్యుక్యూటివ్ మెంబర్ పవన్, సుమంత్, మహేష్, ఏజాస్, ఏసుమల రాజశేఖర్, గద్దపాటి నర్సింహరావు, నాగరాజు, ట్రెజరరీ రావూక అశీష్‌జైన్, పాఠశాల ప్రధానోపాద్యాయులు నర్సింహరావు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు చిన్నారి ముజాఫర్‌ను అభినందించారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## అన్నివర్గాల సమగ్రాభివృద్దియే లక్ష్యంగా పనిచేస్తుంది

**గార్ల, డిసెంబర్9 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సమగ్రాభివృద్దియే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటైన కాంగ్రేస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తుందని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి అన్నారు. సోనియాగాంధి జన్మదినాన్ని పురష్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమే సూచిస్తు మహిళలతో కలిసి బస్సులో కొంతదూరం ప్రయాణించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శ్రీశక్తి జాతీయఅవార్డు గ్రహిత శంషాద్‌బేగం, నాయకులతో కలిసి ఉచిత బస్సు ప్రయాణం బస్సు డ్రైవర్, కండక్టర్‌కు స్వీట్లు పంచిపెట్టి బస్సులో కొంతదూరం ప్రయాణించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే రాజీవ్‌ఆరోగ్యశ్రీలో 10లక్షల వైద్యసహాయంతో పాటు, మహాలక్ష్మి పథకం ద్వారామహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. ఆరుగ్యారంటీ పథకాలను దశలవారిగా అమలు చేయుటకు కాంగ్రేస్ ప్రభుత్వం పూనుకుంటుందని సూచించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఊరటగా ఉంటుందని, నెలఖర్చులలో కొంతాధాఅవుతుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాళోత్ అమ్మి, అజ్మీరకాంతి, బాణోత్ వనిత, జ్యోతి, మీనా, సునిత, సరిత, కమల, బాలి, నాయకులు దీకొండరాము, మైసాఐలేష్, మైసా కుమారస్వామి, రుద్రనాగరాజు, గంగుల సేఉరేష్, శోభ, వీరస్వామి,న్నారు.

## రైతంగానికి నష్టపరిహారం అందించాలి

**మహబూబాబాద్, డిసెంబర్9,ప్రభాతవార్త**

అతివృష్టి, అనావృష్టి, చీడపీడనల వలన పంటలు నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం చెల్లించాలని ఎఐకెఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అఖిలభారత రైతుకూలీ సంఘం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె బాబన్న మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతుల కష్టాలను, కన్నీళ్లను అర్దంచేసుకొని నష్ట పోయిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి రైతంగాన్ని ఆదుకోవాలన్నారు. మొక్కజోన్నపంటకు ఎకరానికి రూ.30వేలు, పత్తికి ఎకరానికి రూ.30వేలు, మిర్చిపంటకు ఎకరానికి రూ.లక్ష చొప్పున సహకారాన్ని అందించాలన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన వరి రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారాన్ని అందించాలన్నారు. పంటరుణం మొత్తాన్ని మాఫీ చేసి రైతంగానికి ఇచ్చిన హామిని నెరవేర్చాలన్నారు. లేనియెడల రైతాంగం మిలిటెంట్ పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా నాయకులు లింగం పల్లి లింగయ్య, నాయకులు బాలు, పుల్లయ్య, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు







**నెల్లికుదురు,డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణకు చెందిన నాలుగున్నర కోట్లమంది మనోభావాల్ని గౌరవించి నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన తల్లి సోనియాగాంధీ అని మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 78వ జన్మధినంను కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు, వివిద గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలానికి చెందిన జిల్లా నాయకులు జన్మధిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్, మద్ది రాజేష్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, జిలుకర యాలాద్రీ, కొప్పు శ్రీనువాస్, దాసరి ప్రకాష్, ఇట్టి దేవేందర్‌రెడ్డి, నెల్లికుదురు ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య, పులి వెంకన్న, గొట్టిముక్కుల నరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, వెన్నం క్రాంతి, వెలిశాల దేవేందర్‌రావు, జంగ వంశీ, బరిగెల సమ్మయ్య, బత్తిని మల్లయ్య, పల్లె యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట ః అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రేస్ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మధినంను సందర్భంగా కుక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, లింగారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు వెంకన్న, దాసులు, మహేబూబ్ ఖాన్, తోట సురేష్, రఫీ, రామకృష్ణ, మల్లయ్య, రజినికాంత్, ఎర్నాగి రమేష్, గుండాల బిక్షం, అనీల్, మైపాల్, ప్రతాఫ్, యాదగిరి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో..**

ఇనుగుర్తి ః మండలంలోని చిన్ననాగారంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మధినంను పురష్కరించుకుని గ్రామశాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్, దాసరి ప్రకాష్, బైరు వెంకటయ్య, బైరు వెంకన్న, ఉప్పలయ్య, జల్లి అశోక్, ఉడుత కొముురమల్లు, బైరు రాజేష్, బైరు వేణు, గుండ్ల యాకయ్య, కుమార్‌రెడ్డి, చెడుపాక యాకన్న తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో..**

తొర్రూరు ః పదవుల కోసం ఆరాట పడే నీటి సమాజంలో రెండు సార్లు ప్రధాని పదవినే తిరస్కరించిన గొప ్ర త్యాగమూర్తి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చున మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర ్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల అకాంక్షను నెరవేర్చడానకి ఆత్మబలిదానాలను ఆపేందుకు, ఆనాడు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలంగాణ రాష్టన్ని ఇచ్చిన దేవత సోనియా అని కోనియాడారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి తెలంగాణ రాష్టంతో విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు. యూపీఏ అధికారంలో ఉన్న కాలంలో చైర్‌పర్సన్‌గా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి అందించాలనే జాతీయ ఉపాధిహామి పథకం, ఆకలి చావుల నివారణకు ఆహార భద్రతా చట్టం, ప్రజలకు ప్రభుత్వాల మధ్య పారదర్శకత, జవాబు దారీతనం కోసం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారని వివరించారు. సమాజంలోని ప్రతి పేదవారికి చదువు అందించాలని విద్యాహక్కు చట్టాలతో పాటు, మరెన్నో చారిత్రాత్మక చట్టాలను చేయడంలో సోనియమ్మ పాత్ర ఉందన్నారు. ఆమె చలువతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, నర్కోటి గజానంద్, కాంగ్రెస్ పార్ట జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, జలకం శ్రీనివాస్, అచ్చిరెడ్డి, ధారావత్ సోమన్న, కొముురయ్య, బిక్షం గౌడ్, అలువాల సోమయ్య, తూనం శ్రావణ్ కుమార్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శ్రీలం హరిత, కాంగ్రెస్ మండల నాయకులు నరేందర్ రెడ్డి, జిలకర సురేందర్, బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్, మల్లేష్ గౌడ్, కర్ర అశోక్ రెడ్డి, బిజ్జాల ప్రసాద్, కిషన్ యాదవ్, ఉపాకర్ రాజు, దీకొండ శ్రీనివాస్, తండ రవి యాదవ్, వెంకటాచారి, ముదసాని సురేష్, దీకొండ మధు, మనోహర్, సాయి ముకేశ్, సంజీవ, జలగం వెంకన్న, భరత్ కుమార్, దేవేందర్ రాజు, వనం మోహన్, అమర్ సింగ్, వెంకట్ రెడ్డి, తోటరామ్మూర్తి, నరసింహులు,

# సోనియాగాంధీ జన్మధినం పండ్లపంపిణీ

**నెల్లికుదురు,డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నెల్లికుదురు కాంగ్రేస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య అధ్వర్యంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లతో కలిసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మధినంను పరష్కరించుకుని విశ్రాంతి భవనంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి, స్ధానిక అస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నైనాల మాజీసర్పంచ్ శ్రీఫాల్‌రెడ్డి, తూళ్ళ ప్రణయ్, కుమ్మరికుంట్ల మౌనేందర్, వరిపెల్లి పూర్ణచందర్, మాజీ ఎంపిటీసి నరేష్, నలుగు పూర్ణచందర్, గడ్డం అరుణ్‌కుమార్, ఆకుల నాగయ్య, దండంపెల్లి సైదులు, పిట్టల మురళి, ఎచ్ రవి, మండల



కాంగ్రేస్ ఉపాధ్యక్షులు సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పెరుమాండ్ల సాగర్, రంగస్వామి, కిషన్‌నాయక్, ఎచ్ రవి, ఎచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# యశస్వినిరెడ్డి గెలుపుతో దుర్గమ్మకు మొక్కులు

**పెద్దవంగర,డిసెంబర్9,ప్రభాతవార్త**

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో తెలంగాణ యూత్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నాయకులు పాలకుర్తి నియోజకవర్గం నుండి యశస్వినిరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాలని దుర్గమ్మతల్లికి మొక్కుకున్నారు.



సోనియాగాంధీ పుట్టినరోజున యశస్వినిరెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా దుర్గమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుసాని మల్లేష్, బొల్లు వెంకన్న, ఎర్రగొల్ల రమేష్, కుమ్మరి రామ్మూర్తి, పాక అనిల్, బొల్లు స్వామి, బొల్లు అరుణ్, కిరణ్, స్వామి, అజయ్, గంగూళీ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**తొర్రూరు,డిసెంబర్ 09,ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నియోజకవర్గ సమస్యలపై పోరాటం కొనసాగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యక్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించిందని పాలకుర్తి నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నా రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూద్దాం. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు పాదాభివందనం పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు, లిగాల వెంకట్ నారాయణ గౌడ్, బిందు శ్రీనివాస్ బిజ్జాల అనిల్ చామకూరి ఐలయ్య, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



**పెద్దవంగర,డిసెంబర్9,ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్‌మండలపార్టీ అధ్యక్షుడు రంగు మురళి అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షలు పెంచిన సందర్భంగా శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల చిత్రపటాలకు మహిళా మండల అధ్యక్షురాలు చిలక దేవేంద్రతో పలువురు మహిళలు పాలాభిషేకం చేశారు. ప్రజాప్రభుత్వంలో ప్రజల సమస్యలు ప్రతి ఒక్కటి నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, అనపురం వినోద్, ఊట్ల వీరారెడ్డి, బెడద మంజుల, లావణ్య, జ్యోతి, వెంకటమ్మ, యాకన్న, కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





**గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను గూడూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా వచ్చిన ఈ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా జరుపుకుంటున్న నేపథ్యంలో గూడూరులో కూడా పోటాపోటీగా ఆ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో శనివారం వేరువేరుగా ఈ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో, బస్టాండ్ సెంటర్లలో నిర్వహించిన కార్యక్రమంలో కేకులు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. పట్టణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు రాసమల్ల యాకయ్య, యాకుబ్‌పాషా, ఉప్పలయ్య, అమరేందర్‌రెడ్డి, కన్నబోయిన వెంకన్న, యాకాంబ్రం, సయ్యద్, వెంకట్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు. మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలతో పాటు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధు, చంటి స్వామి, నరేష్‌రెడ్డి, రసూల్, సమ్మక్క, శివ, రమణారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియా



**గంగారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని గంగారం జెడ్పీటీసి ఈసం రమసురేష్, ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావులు అన్నారు. గంగారం మండల కేంద్రంలో శనివారం ఎంపిపి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. సోనియా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాదారపు కొమురయ్య, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్రపోతయ్యలతో పాటు శంబయ్య, పురుషోత్తం, ఈసం నరసక్క, మూడిగ విజయ్, శ్రీధర్, బాలు, వెంకన్న, అశోక్, సర్పంచ్‌లు సారక్క, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 2ను వెంటనే రద్దుచేయాలి




**కొత్తగూడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

జీవో నెంబర్ 2 ను వెంటనే రద్దు చేసి, 2002 డిఎస్సీ కి ఎంపికైన ఎస్సీ,ఎస్టీ,బీసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పర్వతం తిరుపతి ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలోని స్పోర్ట్స్ మోడల్ స్కూల్ అవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ప్రమోషన్లలో ఎస్సీ,ఎస్టీలకు తీరని అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 2 ద్వారా భవిష్యత్తులో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు పెద్ద ఎత్తున అన్యాయం జరిగేపరిస్థితి ఉందని వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏ లను వెంటనే విడుదల చేయాలని, 40 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వట్టం సాయిలు,ఈ అశోక్,సారంగపాణీ, ఎం రాఘవులు,జిల్లా నాయకులు రాంచదర్,బోడ దేవేందర్ నాయక్, కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సీతక్కను కలిసిన తుడుందెబ్బ నాయకులు



**గంగారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను తుడుందెబ్బ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈమేరకు హైదరాబాదలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శనివారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమనాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, సత్యం, మల్లెల రాము, చింత కృష్ణ, యాప అశోక్ ఉన్నారు.




## ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే



**కొత్తగూడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థలం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సోనియా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి బర్త్ డే కేక్ ను కట్ చేసారు. బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుల్సం పుష్పలతశ్రీనివాస్, కొత్తగూడ 1 ఎంపీటీసీ హాలవత్ సాలుకిసురేష్, చల్లా నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రూప్‌సింగ్,సుంకరబోయిన మొగిలీ,లావన్య వెంకన్న,ఇర్ప రాజేశ్వర్,ప్రశాంత్,రంజిత్,వైస్ ఎంపీపీ జంపయ్య,కర్ర జనార్ధన్‌రెడ్డి, వజ్జ బాలరాజు, గుమ్మడి సమ్మయ్య, కారోబార్ వీరస్వామి,రాజం సాంబయ్య,గడ్డం స్వామి, కంగళ నాగేశ్వరావు,భూక్య శంకర్,పసుల గట్టయ్య, రామటెంకి ప్రభాకర్,ఈర్య,జంపయ్య, గడ్డం రమ,లతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా జన్మదినం



**కేసముద్రం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకను శనివారం ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రంలో జరుపుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీలతో పాటు బండారు దయాకర్, సురేందర్, సర్పంచ్ బట్టు శ్రీను, ఓలం రమేష్, వసంతరావు, రఫీఖాన్, ప్రవీణ్, సమ్మయ్యగౌడ్, వెంకన్న, శ్రీను, బాలునాయక్, అయూబ్‌ఖాన్, సక్రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళలకు రక్షణ

మొదటి పేజి తరువాయి :

ఆర్టీసీ సంస్థ పల్లెవెలు గుతో పాటు ఎక్స్‌ప్రెస్‌లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని బాలికలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెండు బస్సులను ఏర్పాటు చేయగా జిల్లా కేంద్రంలో అండర్ బ్రిడ్జి నుండి ఓవర్ బ్రిడ్జి మీదుగా బైపాస్‌రోడ్డులో ప్రయాణించి బస్టాండ్‌కు చేరుకున్నారు. బాలికలు, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ



డిపో మేనేజర్ శివప్రసాద్, రవాణాశాఖ అధికారి వెంకన్న, డిఈవో రామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, సిడిపిఓ డెబోరా, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి సిబ్బంది, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు వరం

మహబూబాబాద్,డిసెంబర్9,ప్రభాతవార్త

ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు వరంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకాన్ని జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్, వైద్యాధికారి అంబరీష, డిసిహెచ్ఎస్ వెంకట్రాములుతో జిల్లా కలెక్టర్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామిల్లో నేటి నుండి ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యసౌకర్యం పోందేవారని నేటి నుండి ప్రవేశపెడుతున్న ఆరోగ్యశ్రీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షల వరకు కార్పోరేట్‌స్థాయిలో ఉచితంగా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఐదు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మూడు ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని ఆరోగ్యశ్రీ పరిధిలో 2.40లక్షల కార్డులు ఉండగా 7.50లక్షల మందికి



లబ్ధిచేకూరనున్నదని అన్నారు. ఈ పథకం వలన సాధారణ వైద్యంతో పాటు కార్పోరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందుతుందని కార్డులేని వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం ఆరోగ్యశ్రీపథకం కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, డిఎస్పి సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సంతోష్‌కుమార్, టిఎన్‌జివో అధ్యక్షుడు శ్రీనివాస్, సిడిపిఓ డెబోరా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజాస్వామిక సుపరిపాలన అందిస్తాం

మొదటి పేజి తరువాయి :

శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం రాష్ట్ర క్యాబినేట్‌లో శ్రీమతి కొండా సురేఖకు అటవీ, దేవాదాయ శాఖను కేటాయించిన సందర్భంగా కొండా సురేఖ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సీఎం రేవంత్ ప్రజల పక్షాన గత ఆరు సంవత్సరాలుగా నిరంకుశ కేసిఆర్ ప్రభుత్వంపై పోరాటం చేసి తెలంగాణ ప్రజలను చైతన్యపరచడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కొండా సురేఖ తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలాగానే సీఎం రేవంత్‌రెడ్డి కరిశ్మాగల నేత అని వారి నేతృత్వంలో తాను క్యాబినేట్ టీమ్‌లో పనిచేయడం సంతోషంగా ఉందని కొండా సురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజలకు శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ అమలు చేస్తారనే నమ్మకంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియమ్మ పుట్టిన రోజు ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ ప్రారంభించారని మిగతా నాలుగు గ్యారంటీలు దఫాల వారిగా అమలు చేస్తామని మంత్రి సురేఖ అన్నారు. ప్రజా పాలనను అందించడానికి ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌గా మార్చి సీఎం రేవంత్ ప్రజాదర్బార్‌ను ప్రారంభించగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని సురేఖ అన్నారు. కాగా తనకు కేటాయించిన అటవీ, దేవాదాయ శాఖకు తగు న్యాయం చేస్తానని గత కేసిఆర్ పదేండ్ల పరిపాలనలో హరితహారం పథకంలో అనేక అవినీతి జరిగినట్లు వార్తలు వచ్చాయని హరితహారంలో జరిగిన అవినీతిని అధికారులతో సమీక్షించి అవినీతిని బట్టబయలు చేస్తామని అవినీతికి పాల్పడిన అధికారులను సీఎం రేవంత్ ఒదిలిపెట్టరని అవినీతిలో కోట్ల రూపాయలను మెక్కిన బిఆర్ఎస్‌ను వదలమని మంత్రి సురేఖ అన్నారు. కాగా గడ పదేండ్లలో రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ అసైన్డ్ చెరువు శిఖం భూములతో పాటు దేవాదాయ శాఖ భూములను సైతం కబ్జాచేశారని కబ్జాకు పాల్పడిన వారిని వదిలిపెట్టమని దేవాదయ భూములను పరిరక్షిస్తామని మంత్రి సురేఖ అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం సోనియా, రాహుల్, ప్రియాంక నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా అవినీతి రహిత పాలనను అందిస్తామని అన్నారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం



ఆరు నెలలు, సంవత్సరం మాత్రమే ఉంటుందని పగటి కలలు కంటున్నారని బిఆర్ఎస్ కుట్రలను, కుయుక్తులను తిప్పికొట్టేవారే ఉన్నారని మంత్రి సురేఖ అన్నారు. శనివారం అసెంబ్లీ సాక్షిగా ప్రారంభించిన ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, విద్యార్థినీలు, వికలాంగులు సైతం హర్షిస్తున్నారని రెండో పథకమైన ఆరోగ్యశ్రీ పరిమితిని రూపాయలు పదిలక్షలకు పెంచడాన్ని పేద ప్రజలు ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ బీఆర్ఎస్ అవినీతిపై ప్రక్షాలన మొదలుపెట్టారని త్వరలోనే అందరి బండారి బయటపడుతుందని మంత్రి సురేఖ అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరికి న్యాయం జరిగేలా సుస్థిర కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని, అందుకు నిదర్శనమే సీఎం రేవంత్ తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆదేశాలు జారీ చేయడం తెలంగాణ ఉద్యమకారుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని సురేఖ అన్నారు. ఎవరిని వదిలిపెట్టే సమస్య లఓరుగల్లు ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం తాను తనతో సహా సీతక్కతో కలిసి ఓరుగల్లు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని మంత్రి సురేఖ అన్నారు. ఓరుగల్లు నగరంలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తూనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజల సహకారంతో చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరాన్ని అతిసుందరంగా అభివృద్ధి చేస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

## ఫిర్యాదులు చేయండి తక్షణమే స్పందిస్తాం

### - వరంగల్ పోలీస్ కమీషనర్

ప్రభాతవార్త- బాలసముద్రం:

శాంతి భద్రతలు లేదా ఇతరాత్ర ఎద్దైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణఖై తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రజలు పోలీస్ కమీషనర్‌కు మరింత సులువుగా తమ ఫిర్యాదులను అందజేసేందుకు ప్రత్యేక చర్యలు గైకొనడం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయములోని సెంట్రల్ కంప్లయింగ్ సెల్ విభాగంలో అందజేయాల్సి ఉంటుందని అలాగే ఫిర్యాదు దారులు 8712685061, 8712685070 నెంబర్లకు ఫోన్ ద్వారాగాని వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు.



## మంత్రి కొండా సురేఖకు శుభాకాంక్షలు తెలిసిన కొండా యువసేన

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా యువసేన నాయకులు బత్తుల వినోద్ కుమార్ శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖమ్మ, మురళీధర్‌రావు దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కార్యకర్తలు అధైర్య పడొద్దు

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త :



నియోజకవర్గ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పాత్ట కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా దయాకర్‌రావు భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ నియోజకవర్గాన్ని విడిచి వెళ్లే ప్రసక్తే లేదని, కార్యకర్తలు ఎవరూకూడా అధైర్యపడవద్దని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, అన్నివిధాల ఆదు కుంటానని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, గొడవలకు తావివ్వొద్దని కలిసిమెలసి ఉండాలని తెలిపారు. అనంతరం నూతన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటానని కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, పట్టణ స్థానిక సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పట్టణ అధ్యక్షుడు కదుదుల కరుణాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

ప్రభాతవార్త- బాలసముద్రం:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఒకటైన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంజిఎం హాస్పిటల్ ఆవరణంలో వరంగల్ కలెక్టర్ ప్రవీణ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్ వెంకటేశం, వరంగల్ వన్ అసిస్టెంట్ డిపో మేనేజర్ ట్రాఫిక్ సిహెచ్ సంతోష్, వరంగల్ వన్ డిపో మెకానికల్ ఇంజనీర్ టీ.శ్రీనివాసులు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజిరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రాథోడ్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొండా సురేఖ

ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రిగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కొండా సురేఖ శనవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు సహచర మంత్రులు, ఉమ్మడి జిల్లా నుండి పలువురు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు.

